నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 15, జూన్ 2023 | 16 పేజీలు



## ప్రజారోగ్యంలో విప్లవాత్మక మార్పులు

మెడికల్ కళాశాలల ఏర్పాటు సంచలనాత్మకం

వైద్య ఆరోగ్య దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి




16లో...



# మొరాయిస్తున్న సర్వర్



- నిలిచిపోయిన ధృవీకరణ పత్రాల జారీ
- పడిగాపులు కాస్తున్న ధరఖాస్తుదారులు
- చేసేదేమీ లేదంటున్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట : కుల వృత్తుల వారికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. 14 కులాలకు చెందిన వారు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. ఆదరణ కోల్పోతున్న కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ఆర్థికంగా వారిని బలోపేతం చేసేందుకు ఆర్థిక సహాయం అందిస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం తప్పనిసరిగా ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. దీంతో ధరఖాస్తులు చేసుకునేందుకు ఆయా కుల వృత్తుల వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. ఒక వైపు తహసీల్దార్ కార్యాలయాలు, మరో వైపు మీ సేవా కేంద్రాలకు క్యూ కడుతున్నారు. నాలుగు రోజులుగా సర్వర్ మొరాయిస్తుండడంతో 2లో...



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇంటిపై

# ఐటీ దాడులు

- 70 టీములుగా విడిపోయి తనిఖీలు నిర్వహిస్తున్న ఐటీ అధికారులు
- ఎమ్మెల్యే బంధువుల సన్నిహితుల ఇళ్ళపై దాడులు
- భువనగిరిలో ఎమ్మెల్యే మామ ఇంట్లో సోదాలు పలు దస్త్రాలు స్వాధీనం
- భువనగిరి పోచంపల్లి ఘట్కేసర్ ప్రాంతాలలో రియల్ దందా బినామీ పేర్లతో ప్రభుత్వ కాంట్రాక్టర్‌లు
- తీగ లాగితే ఎమ్మెల్యే బినామీ దందాల డొంక కదులుతుంది



భువనగిరి, ప్రభాతవార్త : అధికార పార్టీ ఎమ్మెల్యేలు పైళ్ళ శేఖర్‌రెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఇండ్లు వ్యాపార సంస్థలపై బంధువుల ఇండ్లు, సన్నిహితుల ఇళ్ళపై ఐటీ అధికారులు తెల్లవారుజాము 5 గంటల నుండి మెరుపు దాడులు జరిపి సోదాలు నిర్వహిస్తున్నారు. 70 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు అణువణువు గాలిస్తున్నారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ఇంటిపై ఔటీ దాడులు జరుగుతున్నాయి అన్న వార్త భువనగిరి అనుచరులు ముఖ్య నాయకులు ఈ తనిఖీలలో టెన్షన్ పడుతూ ఏం జరుగుతుందోనని ఆందోళనకు గురువుతున్నారు. రాష్ట్రంలో ఎన్నికలు మరికొద్ది నెలల్లో జరుగుతన్నాయి. ఈ రోజు అర్ధరాత్రి 12 గంటలకు కేంద్ర మంత్రి అమిత్‌షా హైద్రాబాద్‌కు రానున్న నేపథ్యంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్ళలో ఒక్కసారిగా ఐటీ రైడ్స్ కలకలం 2లో...

నకిలీ విత్తనాల సరఫరా చేసే

# ముఠా అరెస్ట్

**రూ. 1కోటి 80లక్షలు విలువ గల నకిలీ విత్తనాలను స్వాదీనం చేసుకున్న నల్లగొండ పోలీసులు .... జిల్లా ఎస్పి కె. అపూర్వరావు**



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి దాడులు నిర్వహించి అక్రమార్కులను పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ రోజు ఉదయం 5 గంటలకు నార్కట్‌పల్లి పోలీసు స్టేషన్ ఎస్ఐ డి. సైదాబాబు, యస్.ఐ విజయ్‌కుమార్, యస్ఐ ఈ. రవి మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది వ్యవసాయ శాఖ అధికారులు భారీ మొత్తంలో నకిలీ విత్తనాలు స్వాదీనం చేసుకొని వాటిని సరఫరా చేసే ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో 2లో...

## ఎన్నికల సిబ్బందికి దశల వారీగా శిక్షణ ఇవ్వాలి

ఈ నెల 23లోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ 16లో...

## కాల్వల నిర్మాణానికి రూ.12.5కోట్లు మంజూరు

- 6500 ఎకరాలకు ఆగస్టులో సాగునీరు
- గోదావరి జలాలలో ఎనిమిది చెరువులకు నీటి సరఫరా
- ప్రభుత్వ విఫ్ సునీత మహేందర్‌రెడ్డి

8లో...

# ఐటీ దాడులు

మొదటి పేజీ తరువాయి

సృష్టిస్తున్నాయి. భువనగిరి హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసముంటున్న ఎమ్మెల్యే మామ రిటైర్డ్ ఎమ్మార్వో కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి ఇంటిపై ఐటీ అధికారులు ఉదయాన్నే దాడులు చేసి కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకుని మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఆయన కార్యాలయం సిబ్బంది ఇళ్ళలో సైతం తనిఖీలు నిర్వహించారు. పైళ్ళ శేఖర్‌రెడ్డి తీర్థ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్, సోలార్ ఎనర్జీ, లీథ్యం, వ్యాపారాలు సాగిస్తున్నారు. ఆయన నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ కంపెనీ ద్వారా ఆదాయ పన్ను చెల్లింపులపై 12 కోట్ల తనిఖీలు చేపట్టారు. పైళ్ళ శేఖర్‌రెడ్డి సతీమణి వనిత కోమటిరెడ్డి డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. దీంతో ఐటీ అధికారులు ఆమెను వెంట తీసుకుని వెళ్ళి బ్యాంకు లాఖరులను ఓపెన్ చేశారు. ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి తీర్థ గ్రూప్ పేరుతో రియల్ ఎస్టేట్, మైనింగ్, సోలార్, ఎనర్జీ లీథ్యం, బ్యాటరీల, వ్యాపారాలు చేస్తున్నారు. తీర్థ గ్రూప్ హైద్రాబాద్‌తో పాటు కర్ణాటకలోను పలు రెసిడెన్షియల్ కమర్షియల్ ప్రాజెక్టులకు పూర్తి చేశారు. అదే గ్రూప్ సౌత్ ఆఫ్రికాలో వ్యాపారం కొనసాగిస్తున్నది. మెయిన్ ల్యాండ్ టెక్నాలజీ అనే సంస్థలు ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సతీమణి కొత్త మంజులత డైరెక్టర్‌గా ఉన్నారు. వారితో పాటు అట్టిగాడ వెంకటేశ్వరరెడ్డి, మర్రి జనార్ధన్‌రెడ్డి కోసం చిన్న వెంకటేశ్వర్లు, ఏనుగు మంజులారెడ్డి, సోలిపురం వెంకటరెడ్డి, హిమజ్వాల భువనగిరి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సతీమణి వనిత డైరెక్టర్‌లుగా కొనసాగుతున్నారు. వీరంతా రాజకీయ వీరంతా రాజకీయ కుటుంబాలకు చెందిన వారై సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారాలు కొనసాగిస్తూ ప్రభుత్వానికి కట్టాల్సిన ఆదాయపన్నుకు గండి కొడుతున్నారని, గత ఐదేళ్ళుగా ఎమ్మెల్యే అక్రమ వ్యాపారులు రియల్‌దందా బినామీ పేర్లతో కోట్ల రూపాయల ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులన చేస్తూ వందల కోట్లు రూపాయలు దండుకుకుంటున్నారని ఐటీ అధికారులకు వచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బస్వాపురం ప్రాజెక్టులో భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చే నష్టపరిహారం రూ.50



కోట్లు చేతులు మారాయని ఆరోపణలు సైతం ఉన్నాయి. భూధాన్‌పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, భువనగిరి మండలాల్లో రూ.100 కోట్ల బీటీ, సీసీ రోడ్లు, ప్రభుత్వ పనులను బినామీ పేర్లతో చేజిక్కించుకుని బిల్లులను కాజేశారని ఐటీకి అందించిన సమాచారం. ప్రభుత్వం భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి డెవెలప్‌మెంట్ పేరుతో కోట్ల రూపాయలు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేశారని, బెంగుళూరు, హైద్రాబాద్, ఘట్కేసర్ ప్రాంతాలలో సైతం భారీ ఎత్తున ఎమ్మెల్యే రియల్ దందాలు బీనామీ పేర్ల మీద కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు. గతంలో హైద్రాబాద్‌లోని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిపై జరిగిన ఐటీ దాడులు సంచలనం రేపాయి. ఏకంగా మూడు రోజుల పాటు ఆయన ఇల్లు, కార్యాలయాలు, కాలేజీలతో పాటు ఆయన కుమారుడు, బంధువులు, సన్నిదిలో ఇళ్ళలో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించారు. దాదాపు రూ.18కోట్ల నగదుతో పాటు భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అలాగే పలు కీలక డాక్యుమెంట్లు, హర్డ్ డిస్కులు ఐటీ స్వాధీనం చేసుకుంది. ఆ తరువాత మల్లారెడ్డితో పాటు ఆయన కుమారుడికి నోటీసు జారీ చేసి విచారణకు పిలిచిన విషయం తెలిసిందే. మల్లారెడ్డిపై ఔటీ దాడులు తరువాత మంత్రి గంగుల కమలాకర్, టీఆర్ఎస్ ఎంపీ గాయత్రి రవి ఇంట్లో ఆయన సోదరి ఆ తరువాత, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో చెపుతున్నారు. ఈ కేసులో ఒకసారి సీబీఐ ఆమెను ప్రశ్నించే ఇలా టీఆర్ఎస్ నేతలు ఈడీలను ఎదుర్కోవడం చర్చనీయాంశంగా మారింది.

# మొరాయిస్తున్న సర్వర్



మొదటి పేజీ తరువాయి

కుల, ఆదాయ తదితర దృవపత్రాలను పొందలేక పోతున్నారు. ధరఖాస్తులకే పరిమితమయ్యాయి. రెండు సర్వర్‌లు మొరాయిస్తుండడంతో దృవపత్రాల జారీ నిలిచిపోయింది. లక్ష రూపాయలు ఆర్థిక సహాయం పొందేందుకు ధరఖాస్తు చేసుకునే సర్వర్ నాలుగు రోజులుగా మొరాయిస్తుంది. ఒక వైపు తహసీల్దార్ కార్యాలయంలో, మరో వైపు మీ సేవా కేంద్రాల వద్ద ధరఖాస్తుదారులు క్యూ కట్టి నిరీక్షిస్తున్నారు. ఎప్పుడు సర్వర్ ఓపెన్ అయితే వెంటనే దృవీకరణ పత్రాలను పొందవచ్చని అక్కడే ఉంటున్నారు. ఇదే పనిగా తిరుగుతున్నారు. ధరఖాస్తుల గడువు ముగియనుండడంతో ఏమీ చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఒకవేళ సర్వర్ ఓపెన్ అయినప్పటికీ వెంటనే డౌన్ కావడంతో కంప్యూటర్ ఆపరేటర్ సైతం తిరిగి ఓపెన్ అయ్యేంత వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. ఈ నెల 20 ధరఖాస్తు చేసుకునేందుకు తుది గడువు. రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తిదారులు కుప్పలు, తెప్పలుగా ధరఖాస్తులు చేసుకోవడంతో కుల, ఆదాయ దృవీకరణ పత్రాల జారీలో సాంకేతిక సమస్యలు ఏర్పడి సర్వర్ మొరాయిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కులదృవీకరణ పత్రాల జారీకి రూ. 60, ఆదాయ దృవీకరణ పత్రం జారీకి రూ. 60 మీ సేవా కేంద్రాల్లో ఫీజు కింద తీసుకుంటున్నారు. ఇక లక్ష రూపాయల ఆర్థిక సహాయం పొందేందుకు కొందరు కులవృత్తిదారులు మీ సేవా కేంద్రాల్లో మరి కొందరు ప్రైవేట్ నెట్ సెంటర్లలో ధరఖాస్తులు చేసుకుంటున్నారు. మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తు చేసినందుకు రూ. 100 ఫీజు కింద చెల్లిస్తున్నారు. బయట నెట్ సెంటర్లలో రూ. 200 వరకు ఫీజు తీసుకుంటున్నట్లు పలువురు ధరఖాస్తుదారులు తెలిపారు. నాలుగు రోజులుగా పనులు వదులుకుని తహసీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలంటే ఆదాయ, కుల దృవీకరణ పత్రాలు ప్రామాణికంగా మారింది. వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు, కళాశాలలు పున:ప్రారంభం కావడంతో దృవీకరణ పత్రాల కోసం విద్యార్థులు ధరఖాస్తులు చేసుకుని కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. సర్వర్ మొరాయించడంతో నానా అవస్థలు పడుతున్నారు. అదే విధంగా పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ బుధవారం ప్రారంభమైంది. వారు కూడా కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు వెరిఫికేషన్ సమయంలో అందజేయాల్సి ఉంటుంది. జాప్యం జరుగుతుండడంతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని పలు మీ సేవా కేంద్రాల్లో నిర్వాహకులు 24 గంటలు అందుబాటులో ఉండి ఎప్పుడు సర్వర్ ఓపెన్ అయితే వెంటనే దృవీకరణ పత్రాలు జారీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. తహసీల్దార్ కార్యాలయాల్లో సైతం సిబ్బంది తమ వంతు కృషి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం కుల వృత్తిదారులకు ఆశ చూపి ధరఖాస్తు చేసుకోమని చెప్పి మరో వైపు సర్వర్ సక్రమంగా పనిచేయకపోతే పట్టించుకోకపోవడం అన్యాయమంటున్నారు. ధరఖాస్తుదారులు ఎంతో విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. ఆర్థిక సహాయం పొందేందుకు కుల, చేతి వృత్తులకు చెందిన నాయి బ్రాహ్మణులు, రజక, సగర ఉప్పర, కుమ్మరి, అరుసల, కంసలి, కమ్మరి, కంచరి, వడ్రంగి, శిల్పి, కృష్ణ బలిజ, పూసల, వడ్డెర, మేర కులస్తులు ఈ నెల 20లోపు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ధరఖాస్తు గడువు ముగియవస్తున్నందున సర్వర్ పనిచేసేలా చర్యలు తీసుకుని దృవపత్రాలను వెంటనే జారీ చేయాలని ధరఖాస్తుదారులు కోరుతున్నారు.

## సమస్యను వెంటనే పరిష్కరించాలి : షేక్ జియాలుద్దీన్, సిపిఐ నాయకులు



ఆదాయ, కుల దృవీకరణ పత్రాలు సకాలంలో జారీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. సర్వర్ మొరాయిస్తుండడంతో ధరఖాస్తుదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ధరఖాస్తు చేసుకునే గడువును పొడిగించాలి. ఈ నెల 30 వరకు ధరఖాస్తు గడువును పెంచితే ధరఖాస్తుదారులంతా కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు పొందే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ప్రభుత ్వం అందజేసే లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేజార్చుకోవాల్సి వస్తుంది. అధికారులు స్పందించి సర్వర్‌లో ఏర్పడిన సాంకేతిక లోపాన్ని సవరించి పనిచేసేలా చూసి ఇబ్బందులను తీర్చాలి.

# నకిలీ విత్తనాల సరఫరా చేసే ముఠా అరెస్ట్



మొదటి పేజీ తరువాయి

కేసు నమోదు అయినది. 1. సిఆర్ నెం. 104/2023 యు/ఎస్120 (బి) 420, 486, ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి సెక్షన్ 19, సీడ్స్ యాక్ట్ 15(1) ఈపి యాక్ట్ ఆఫ్ పిఎస్ నార్కట్‌పల్లి.

**పరారీలో ఉన్న నిందుతుని వివరాలు:**

1. నరసింహ ఆర్/ఓ మదనపల్లి, అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ నిందితులు పట్టుబడ్డ వివరాలు బుధవారం ఉదయం 5 గంటలకి నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయని పక్కా సమాచారంతో నార్కట్‌పల్లి యస్ఐ సిబ్బంది మరియు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, నార్కట్‌పల్లి ఫ్లై ఓవర్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్నఎర్టిగా కార్ నెం. ఏపి 39 బిపి 6345 గల వాహనాన్ని ఆపి తనికీ చేయగా అందులో రెండు బస్తాలలో విడి విత్తనాలు కలిగిన బస్తాలను పట్టుబడి చేసి వ్యవసాయ అధికారులను పిలిపించి చెక్ చేయగా అవి నకిలీ పత్తి విత్తనాలు అని తెలుపగా వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మీరు చెప్పిన వివరాల ప్రకారం వీరు కర్ణాటక స్టేట్‌లో కొంత మంది రైతుల దగ్గర నుండి పత్తి విత్తనాలు తక్కువ ధరకు కొనుగోలు చేసి గుంటూరు జిల్లా దాచపల్లి దగ్గర స్టోరేజ్‌చేసి అక్కడ నుండి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కి చెందిన రైతులకు ఎక్కువ ధరకు అమ్ముటకు తరలిస్తుండగా వీరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించనైనది. ఇట్టి నకిలీ పత్తి విత్తనాలను నేరస్తులు బిజి 3 అనిచెప్పగా ఇట్టి వాటిని పరీక్షల నిమిత్తం వ్యవసాయ అధికారుల ద్వారా డిఎన్ఏ సీడ్ టెస్టింగ్ లాబ్ మలక్‌పేట్‌కి పంపించి నిర్ధారణ చేయడం జరుగుతుంది. అలాగే ఇట్టి హెర్బిసైడ్ టలారెన్స్ ప్రత్తివిత్తనాలను జిఈఏసి నిషేదించబడినవి.

**నిందితులపై పిడి యాక్ట్ ప్రయోగిస్తాం: జిల్లా ఎస్పీ**

ఈ తరహా రైతులను మోసం చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, నకిలీ విత్తనాలు అమ్మిన సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరియు పి.డి యాక్ట్ పెడతామని హెచ్చరించారు.

రైతులకు విజ్ఞప్తి: ఈ సందర్భంగా రైతుల నకిలీ విత్తనాల ముఠాల బారినపడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తక్కువ ధరలకే

**స్వాధీనం పరుచుకున్న వస్తువుల వివరాలు:**

**1. రూ. 1కోటి 80లక్షల విలువ చేసే (10వేల కిలోల) 200 బస్తాల విడి విత్తనాలు ఒక్కొక్కటి (50 కిలోలు)**

**2. ఒక ఎర్టిగా కార్ నెం. ఏపి 39 బిపి 6345**

**3. నాలుగు మొబైల్ ఫోన్లు**

**నింధితుల వివరాలు:**

**1. గోరంట్ల నాగార్జున తండ్రి ప్రేమ్‌చంద్, వయస్సు 43 సంవత్సరాలు, కులం: కమ్మ, వృత్తి: బిజినెస్ అండ్ పాగ్ అగ్రి, ఆర్/ఓ రోడ్ నెం. 4 అల్వాల్ హిల్స్, సికింద్రాబాద్,**

**2. గడ్డం వీరబాబు తండ్రి శ్రీనివాస్, వయస్సు: 29 సంవత్సరాలు, కులం: కమ్మ, వృత్తి:అగ్రికల్చర్, ఆర్/ఓ గారెంపాడు, పెద్దకూరపాడు, పల్నాడు, ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం**

**3. మెరిగే వేణు, తండ్రి హుస్సేన్, వయస్సు : 40 సంవత్సరాలు, కులం : ఎస్సీ మాదిగ, వృత్తి: కూలీ, ఆర్/ఓ జిల్లెల్ల గ్రామం, గోపాడు మండలం, నంద్యాల జిల్లా, ఆంధ్రప్రదేశ్**

విత్తనాలు విక్రయించే వారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. నల్లగొండ పోలీసు మరియు వ్యవసాయ శాఖ బృంధాలు వీటి గురించి అన్నదాతలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని వివరించారు. నకిలీ విత్తనాలు అమ్ముతున్న ముఠాలపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు విత్తనాలు కొనేటప్పుడు వీటిని గమనించాలి. ఇలాంటి వాటి పట్ల అన్నదాతలు జాగ్రత్తగా ఉండాలి. ఈ యొక్క ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నల్లగొండ డి.యస్.పి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల సిఐ శివరామ్ రెడ్డి, నార్కట్‌పల్లి యస్ఐ సైదాబాబు, చిట్యాల యస్ఐ రవి, యస్ఐ విజయ్ కుమార్, హెడ్‌కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ శివ, శంకర్, గిరిబాబు, మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిన జిల్లా యస్.పి అభినందించారు.



# పేదల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు

*కోదాడ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త)*

ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో దేశానికి రోల్ మోడల్‌గా ఆరోగ్య తెలంగాణ మారిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని స్థానిక గుదుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజా వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్లలోనే వైద్య ఆరోగ్య రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గర్భిణీలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్లు ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలి అడుగులు వేయడం జరిగిందన్నారు. కెసిఆర్ కిట్‌తో పాటు అందే రూ. 13 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపమని, స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రంగానికి కొత్త రూపమని ఆయన తెలిపారు. కెసిఆర్ కిట్ల నుండి న్యూట్రిషన్ కిట్ల వరకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డయాలసిస్ సెంటర్ల నుండి డయాగ్నొస్టిక్ కేంద్రాల వరకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయమన్నారు. ఒకేసారి ప్రభుత్వ రంగంలో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం దేశ చరిత్రలోనే ఒక సరికొత్త విప్లవమన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజ్ సంకల్పం డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను సాకారం చేసిన ప్రభుత్వమన్నారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో బంగారు బాట వేస్తుందన్నారు. కరోనా కాలంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన తీరు అపూర్వమని ఆయన అన్నారు. పేదల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. పల్లె, బస్తీ దవాఖానాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం ఏటా వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించిన వారిని ఎమ్మెల్యే శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, కోదాడ ఆసుపత్రి సూపరింటెండెంట్ నరసింహ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు సురేష్, లక్ష్మీప్రసన్న, రంజిత్‌రెడ్డి, యాదగిరి, నవ్య, సాంబశివరావు, రజిని, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాకుల మధుబాబు, సర్పంచ్‌లు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సంధ్యారాణి, నెమ్మాది ప్రకాష్‌బాబు దేవమణి, ఎంపిటిసిలు, సొసైటీ చైర్మన్‌లు, పట్టణ కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్ యాదవ్, సంపెట ఉపేందర్, గ్రంథాలయ చైర్మన్ రహీం, యూనియన్ నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

*నడిగూడెం, జూన్ 14 (ప్రభాతవార్త)*

మండలంలోని ఎక్లాస్‌ఖాన్‌పేట గ్రామంలో బుధవారం బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నెల 12న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామస్తులు కన్నుల పండుగగా కార్యక్రమాన్ని తిలకించారు. బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రతిష్టా మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వమతాలకు సమానమైన ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. టిఆర్ఎస్ హయాంలోనే ఆలయాలకు పూర్వ వైభవం కలిగిందన్నారు. బొడ్రాయి గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతనను కలిగి ఉండాలన్నారు. ఐకమత్యంగా గ్రామాభి వృద్ధికి కృషి చేయాలన్నారు. బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు ఎంతో నిష్టతో చేపట్టారు. భక్తులు కన్నుల విందుగా తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మానస నర్సింహ రావు, దేవబత్తిని వెంకటనర్సయ్య, వీరస్వామి, వెంకటరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, టిఆర్ఎస్ నాయ కులు నర్సి రెడ్డి, సురేష్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షురాలు నలమాద పద్మావతిరెడ్డి బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొక్కా భిక్షపతి, ఏపూరి సుధీర్, సతీష్, పల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

*మునగాల, జూన్ 14 (ప్రభాతవార్త)*



దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో శివలింగ ప్రతిష్టాపన, బొడ్రాయి పండుగ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణంపై ప్రజలందరికీ అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని, ప్రతి ఒక్కరు తమ మత ఆచారాలకు అనుగుణంగా వైద చింతనను కలిగి ఉండడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాల పునఃప్రతిష్ట ఎంతో వైభవంగా కొనసాగుతుందన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, బిఆర్ఎస్ నాయకులు ఎలకా నరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి ఇందిర రామకృష్ణ, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సైదిరెడ్డి, నర్సయ్య, సైదిరెడ్డి, నరసయ్య, గ్రామ పెద్దలు, భక్తులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

*మునగాల, జూన్ 14 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన నిరుపేద గీత కార్మిక కుటుంబానికి చెందిన దొంతగాని శ్రీను ఇల్లు గ్యాస్ సిలిండర్ పేలి ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. విషయాన్ని తెలుసుకున్న డిసిసి అమరగాని కృష్ణయ్య బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి తక్షణమే రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఇంటి స్థలం స్కీమ్ కింద రూ. 3 లక్షలు అందజేయాలని అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిపారు. అదే విధంగా బాధిత కుటుంబానికి సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి త క్షణం సహాయం అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి చింతల శ్రీను, పోలంపల్లి వెంకటేశ్వర్లు, పోలంపల్లి సుధాకర్‌గౌడ్, బిసి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్రా రాకేష్, అలవాల నరేష్, గుటి ఆదినారాయణ, పోలంపల్లి ధనమూర్తి, పోలంపల్లి వెంకట్, సురగాని నాగేశ్వరరావు, రాజుల శ్రీను, కేసగాని రమేష్, దొంతగాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల చేతులకు సంకెళ్లా?

*కోదాడ టౌన్, జూన్ 14 (ప్రభాతవార్త)*

భూములను కోల్పోతున్నామనే ఆవేదనతో శాంతియుతంగా నిరసన తెలిపినందుకే రైతులపై అక్రమ కేసులు పెట్టి చేతులకు సంకెళ్లు వేసిన కెసిఆర్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలని సామాజిక ఉద్యమకారుడు కొల్లు వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డు కోసం ప్రభుత్వ భూములను తీసుకోకుండా భూసేకరణ పేరుతో కెసిఆర్ ప్రభుత్వం రైతుల భూములను లాక్కోవడం అన్యాయమన్నారు. రైతులు న్యాయం కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే సంకెళ్లు వేస్తారా? రైతులేమి నేరం చేశారాన్నరు. డ్రగ్స్ కేసులో దొరికారా? లిక్కర్ స్కామ్‌లో ఉన్నారా? ప్రభుత్వం అన్నదాతలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని విమర్శించారు. తమ భూములను లాక్కుంటే నిరసన వ్యక్తం చేసిన రైతులకు నేరస్తులు, హంతకుల వలె సంకెళ్లు వేసి అవమానించిన పోలీస్ అధికారులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఆలయ నిర్మాణ పనులు పూర్తిగావించాలని నోటీస్ జారీ

*నడిగూడెం, జూన్ 14 (ప్రభాతవార్త)*



మండల కేంద్రమైన నడిగూడెంలో అసంపూర్తిగా ఉన్న శ్రీ సారంగేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే పూర్తిగావించాలని దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ కాంట్రాక్టర్‌కు నోటీస్ జారీ చేశారు. ప్రభుత్వం ఆలయ నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేసింది. కాంట్రాక్టర్ రూ. 39,57,816లకు టెండర్ బిడ్ చేసినట్లు సదరు నోటీస్‌లో పేర్కొన్నారు. 2019లో ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. అగ్రిమెంట్ చేసుకున్న సంవత్సరం లోపు నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. మూడు సంవత్సరాలైనా పనులు పూర్తి కాకపోవడంతో కమీషనర్ నోటీస్ జారీ చేశారు. నోటీస్ అందిన వెంటనే అసంపూర్తి పనులు పూర్తిగావించాలని లేని పక్షంలో కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయుటకు పై అధికారులకు సిఫారసు చేయనున్నట్లు సదరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జాప్యం చేయకుండా పనులు పూర్తిగావించాలని సూచించారు.

## కోదాడ పట్టణానికి వన్నె తెస్తున్న విష్ణురామ్ సినిమాస్

*కోదాడ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త)*



ఇప్పటి వరకు పెద్ద పెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అన్ని హంగులు కలిగిన మల్టీప్లెక్స్ సినిమా కోదాడ పట్టణానికి కూడా వచ్చింది. ఎంతో సువిశాలమైన ఎయిర్ కండిషన ఆడిటోరియం, డాల్బీ సౌండ్ సిస్టమ్, 2కె ప్రొజెక్టర్ వంటి అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రపంచ స్థాయి అనుభూతిని మనకందించేందుకు పట్టణంలోని నాగుబండి రామ్మూర్తినగర్ నందు విష్ణురామ్ సినిమాస్ శుక్రవారం నుండి ఆదిపురుష్ చిత్రంతో ప్రారంభం కానున్నది. హోమ్ థియేటర్లు, ఓటిటి, టివిల వంటి మాధ్యమాల ద్వారా పొందని అనిర్వచనీయమైన గొప్ప సినిమా వీక్షించే అనుభవాన్ని ఈ థియేటర్‌లో ప్రేక్షకులకు అందించనున్నట్లు విష్ణురామ్ సినిమాస్ అధినేత నాగుబండి రంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు. ఎక్కడో నగరాల్లో మాత్రమే కనిపించే మల్టీప్లెక్స్ థియేటర్ మనకు చేరుగా కోదాడ పట్టణంలో రావడం చూసి ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కీతవారిగూడెంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో

**- పాలకవర్గాన్ని సిఇవోను తొలగించాలని డిమాండ్**

*గరిడేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త*

రాయినిగూడెం సహకారసంఘం పాలకవర్గాన్ని సిఇవోను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తు మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. సంఘంలో చోరి జరిగి 15రోజుల వతున్నప్పటికి అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవటం పట్ల అఖిలపక్ష నాయకులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘంలో దొంగతనం జరిగిన 8లక్షల రూపాయల విష యంలో దొంగలను పట్టుకొని సంఘం డబ్బును రికవరీ చేయాలన్నారు. తక్షణం పాలకవర్గాన్ని రద్దు చేయాలని, సిఇవోను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. సంఘంలో సిసి కెమెరాలను వెంటనే ఏర్పాటు చేయాలని, రైతుల డబ్బులను రక్షించలేని సంఘం చైర్మన్, సిఇవో నైతిక



విలువలకు కట్టుబడి రాజినామా చేయాలని కోరారు. సంఘంలో జరిగే విషయాల్లో ఒక్కరికి కూడా బాధ్యత లేకుండ పోయిందన్నారు. సంఘం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాలక వర్గాన్ని రద్దు చేస్తే సంఘం కొలుకుంటుందన్నారు. రాస్తారోకో చేయటంతో కోదాడు మి ర్యాలగూడ ప్రధాన రహదారిపై ఇరువైపుల పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి. గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి చొరవ తీసుకుని నచ్చచెప్పటంతో రాస్తారోకో విర మించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె చాంద మియా, సిపిఎం నుంచి తుమ్మల సైదయ్య, టిడిపి నియోజక వర్గ కన్వీనర్ మండవ వెంకటేశ్వర్లు, న్యూడెమక్రసీ జిల్లా నాయకులు కామళ్ల నవీన్, ఎంపిటిసి బాల్నూరి సందీప్, వివిధ పార్టీల నాయకులు కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, బొల్లేపల్లి సైదులు, బోణోతు శివనాయక్, సుందరి వీర రాఘవులు, వెంకన్న, కీత వెంకటేశ్వర్లు, యామగాని నర్సయ్య, సైదులు, నారాయణ, రాంబాబు, నాగయ్య, లక్ష్మీనారాయణ, మదార్ సాహెబ్, సైదులు, అంజయ్య, రవి, వెంక టేశ్వర్లు, వెంకయ్య, వెంకటనర్సు, జంగయ్య, తిరపతమ్మ, దుర్గమ్మ, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటి దాడులకు నిరసనగా కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై బుధవారం నిర్వహించిన ఐటి దాడులకు నిరసనగా బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి రాజకీయంగా వస్తున్న ప్రజా ఆదరణను చూసి తట్టుకోలేకనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్ని తప్పుడు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మంచాల రవికుమార్, సోం రమేస్, జక్కి నగేష్, చింతల లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

## సిఇవో, క్యాషియర్‌ను సస్పెండ్ చేసిన పాలకవర్గం

*గరిడేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త*

రాయినిగూడం ప్రాథమిక సహకార సంఘంలో సిఇవో కాట్రేవుల లక్ష్మయ్య, క్యాషియర్ గోపాలకృష్ణను పాలకవర్గం సస్పెండ్ చేసినట్లు సంఘం చైర్మన్ ముప్పారపు రామయ్య బుధవారం విలేకరులకు తెలిపారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతు సంఘంలో ఇటీవల జరిగిన దొంగతనానికి బాధ్యులైన క్యాషియర్ బాదె గోపాల కృష్ణ, కార్యదర్శి లక్ష్మయ్యను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. దొంగతనానికి సంబంధించిన డబ్బులను క్యాషియర్ వద్ద నుంచి రికవరీ చేసినట్లు తెలిపారు. కౌంటర్‌లో ని లాకర్‌లో పెట్టాల్సిన డబ్బులను బాధ్యత లేకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన క్యాషియర్‌ను, జాయింట్ కస్టడీలో ఉండాల్సి న నగదును కేవలం క్యాషియర్‌కు వదిలివేసి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిఇవోను సస్పెండ్ చేస్తు పాలకవర్గం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దీంతో పాటు సంఘ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండ తాత్కాలిక సంఘం కార్యదర్శిగా నిడిగొండ కనకయ్య, క్యాషియర్‌గా పాలెల్లి అంజయ్యను నియమించినట్లు తెలిపారు. రైతులకు నష్టం జరిగే ఎటువంటి విషయాలను సహిఁచమన్నారు. రైతుల సేవలే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇకముందు సంఘంలో ఇలాంటి సంఘటన లు చోటుచేసుకోకుండ అవసరమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు. కార్య క్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి రామనాధం, డైరక్టర్లు యరబోలు పుల్లారెడ్డి,కృష్ణ,నాగే శ్వరరావు, వెమ్మగాని వెంకటేశ్వర్లు, సైదులు, సాంబయ్య, వీరస్వామి, రజిత, సుకన్య, బ్యాంక్ మేనేజర్ రవికుమార్ సూపర్‌వైజర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## ఘనంగా దుర్గామాత దశమ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం

*చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దుర్గామాత దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దుర్గామాత ఉత్సవాలను బుధవారం కన్నుల పండుగగా ప్రారంభించారు. ఆలయంలో గణపతిపూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజ అనంతరం హోమం తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచు బాతరాజు సత్యం, ఉప సర్పంచు బోయ లింగస్వామి, వార్డు సభ్యులు అంతటి వేణుకుమార్, మార్గం నగేష్, గడగంచి కీర్తన, బాతరాజు శేఖర్, వర్మ లింగస్వామి, వల్లం నాగరాజు, కాకి సుందరయ్య, చీరిక అలివేలు, కో-ఆప్షన్ సభ్యులు సప్పిడి లింగారెడ్డి, మాజీ ఎంపిటిసి దూదల భిక్షం, శేఖర్‌రెడ్డి, బాతరాజు సాయిలు, సప్పిడి వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు బీమిడి సదానందరెడ్డి, గడగంచి చలమంద రాజు, చీరిక సంజీవరెడ్డి , బోయ అంబేద్కర్, పాలకూర జంగయ్య, గడగంచి లింగస్వామి తదితరులున్నారు. అదే విధంగా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దుర్గామాత ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆయన వెంట ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## నీట్ ఫలితాలలో రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ ముందంజ

*కోదాడ రూరల్, జూన్ 14 ప్రభాతవార్త*

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సు అభ్యసించడానికి ఉద్దేశించిన ఎంట్రెన్స్ టెస్ట్ నీట్ యుజి ఫలితాలు మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. ఈ ఫలితాలలో కోదాడ రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కె. హరిణి(509), పెన్నా అబ్దుల్ మహ్మద్ ఇబ్రహీం(459), ఎస్‌డి మదిహతబ్సుం(441), జి. కీర్తన(437), వై. సాయిశ్రీ(420), కె. కీర్తన(400) మార్కులు పొంది ఎంబిబిఎస్ సాధించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎంబిబిఎస్ సీట్లు పొందడానికి జరిగే నీట్ ఎంట్రెన్స్ నందు ప్రతి సంవత్సరం అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశంలో వివిధ మెడికల్ కళాశాలల్లో ఎ ంబిబిఎస్ సీట్లు పొందుతున్నారని, ఈ సంవత్సరం నీట్



ఫలితాలలో 10 మంది విద్యార్థులకు అకాడమీ నుండి ఎ ంబిబిఎస్ సీట్లు పొందడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నారాయణరెడ్డికి ఘన సన్మానము

*బీబీనగర్, జూన్ 14 ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన బిజెపి సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డిని బుధవారం బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. భువనగిరిలో నారాయణరెడ్డి నాయకత్వంలో బిజెపి మరింత బలోపేతం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, గూడూరు శ్రీనివాస్, బస్వలింగం, గోపాల్‌రెడ్డి, సత్తిరెడ్డి, ఐలయ్య, మహేష్, అమర్‌గౌడ్, శ్రీనివాస్, సుధాకర్, సతీష్ నాయక్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 14 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయనపురం మండలం సర్వేల్ గ్రామంలో ఇటీవల పిడుగుపాటుకు గురై మృతి చెందిన యల్లంకి శేఖర్ కుటుంబానికి తనవంతుగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తన సొంత నిధులతో సమకూర్చిన రూ.1లక్ష ను ఎపిజివిబి బ్యాంకులో మృతుని కుమార్తె యల్లంకి హాస్నిక పేర డిపాజిట్ చేసి బాండ్ పత్రాన్ని బుధవారం సర్పంచు కట్టెల భిక్షపతి ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ తదితరులున్నారు.



## ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 14 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సివిల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ డా॥అలివేలు, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ బాబా షరీఫ్, డా॥కాటం రాజు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది తదితరులున్నారు.

# విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలి

**- ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు**

మేళ్ళచెరువు జూన్ 14 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం జరిగిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉచిత పుస్తకాలు, ఉచిత భోజనం, ఉచిత దుస్తులు, పలు సౌకర్యాలు పొందాలని కోరారు. విద్యాభివృద్ధి కోసం చిన్నారుల ఉన్నత ఉజ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని, మన ఊరు- మన బడి పథకం ద్వారా పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులంతా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, క్రమశిక్షణ నేర్పించాలని, మధ్యాహ్న భోజనం నాణ్యవంతంగా ఉండాలని అన్నారు. ప్రతి నిత్యం పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. విద్యార్థుల చదువుల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలని, చదువు మించిన ఆస్తి మరొకటి లేదని, అన్ని ఆస్తులకన్నా చదువు పెద్ద ఆస్తి అని అన్నారు. విద్యార్థులంతా శ్రద్ధగా, క్రమశిక్షణగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి ఉపేందర్, ఎంపిటిసి శివరాణి, ప్రధానోపాధ్యాయురాలు వెంకమ్మ, ఉపాధ్యాయులు ఒగ్గు లటి నాగేశ్వరరావు, సైదిరెడ్డి, ఎన్.నాగేశ్వరరావుతోపాటు ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం

నేరేడుచర్లటౌన్ జూన్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్ల పట్టణ పరిధిలోని పాత నేరేడుచర్లకు చెందిన దీకొండ వెంకన్న అనారోగ్య సమస్యల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండగా పలువురు దాతలు బుధవారం ఆర్థిక సహకారం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకన్న తీవ్ర అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చేసిన ఖర్చుల కారణంగా పూటగడవని పరిస్థితిలోకి నెట్టివేయబడ్డాడు. దీంతో వెంకన్న దీనస్థితి తెలుసుకున్న బిజెపి పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కార్యదర్శి చింతకుంట్ల రాజేష్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డిలు వెంకన్న గృహాన్ని సందర్శించి పరామర్శించిన అనంతరం ఆర్థికంగా చేయూతనందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎడవెల్లి సైదిరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, పోరెడ్డి వెంకటరెడ్డిలు ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

కోదాడ టౌన్, జూన్ 14 ప్రభాతవార్త

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తదాతలు ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని పట్టణ ప్రముఖ వైద్యురాలు ప్రమీలా శ్రీపతిరెడ్డి అన్నారు. బుధవారం ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా స్థానిక తిరుమల హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు గాధంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వారు రక్తదానం చేయడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చున్నారు. యువతీ యువకులు రక్తదానం చేసేందుకు తప్పక ముందుకు రావాలన్నారు. గతంలో సరైన సమయంలో రక్తం అందక రోగులు ప్రాణాలు కోల్పోయే వారిని తిరుమల హాస్పిటల్‌లో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడంతో ఆ ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. అనంతరం ఆపదలో ఉన్న వారికి అత్యధిక సార్లు రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చిన దాతలను శాలువా, మెమొంటో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ ట్రస్టు అధ్యక్షుడు నజీర్, ఒరుగంటి కిట్టు, చారుగండ్ల రాజశేఖర్, కాళ్ల శ్రీనివాసరావు, మహంకాళి అమర్‌నాథ్, నరేష్, బండారు శ్రీను, ప్రసాద్, నరేందర్, షైదిమర్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు పాఠశాలలో ఫీజుల నియంత్రణేది?

కొండమల్లేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త



ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నా పాఠశాలలు, కళాశాలలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆలిండియా సోషల్ సర్వీస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమావత్ సేవానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్మిషన్ల కోసం పాఠశాల ఉపాధ్యాయులను సేల్స్ మెన్‌లాగా గ్రామాలలో ఇంటింటా ప్రచారంగా మార్చి వారి ద్వారా అడ్మిషన్ చేయించుకుని లాభపడుతున్నారని వారు తెలిపారు. ప్రైవేటు కాలేజీలలో ఎలాంటి ఫీజులు లేవంటూ ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌పై విద్యను అందిస్తామని చేర్పించుకొని మెటీరియల్, ల్యాబ్, ప్రాక్టికల్ ఎగ్జామ్‌లు, రికార్డులు అని చెబుతూ తల్లిదండ్రుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని విద్యార్హతలు లేని ఉపాధ్యాయుల చేత విద్యాబోధన, ఫిట్‌నెస్‌లేని బస్సులను నడపడం, పేద విద్యార్థులను ఫీజులకు దోపిడికి గురికాకుండా ప్రభుత్వం వీటిపై తక్షణమే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని తెలిపారు.

# ఉద్యోగాలకు ఎంపికైన అనురాగ్ విద్యార్థులకు అభినందనలు

అనంతగిరి, జూన్ 14 ప్రభాతవార్త



స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల చివరి సంవత్సరం కంప్యూటర్ సైన్స్ కోర్సు పూర్తి చేసిన బండ్ల శ్రావణి బిఎన్‌వై మిలోన్ అనే మల్టీనేషనల్ కంపెనీలో సంవత్సరానికి రూ. 22 లక్షల జీతంతో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి శివప్రసాద్, కళాశాల టిపివో విద్యాసాగర్‌లు తెలిపారు. ఈ విద్యార్థినితో పాటు తమ కళాశాలకు చెందిన సుమారు 200 మంది విద్యార్థులతు ఐబిఎం, టిసిఎస్, అమెజాన్, హెచ్‌సిఎల్, జెన్‌పాక్ట్, అన్‌స్కూల్ తదితర కంపెనీలలో వార్షిక వేతనంగా రూ. 11 లక్షల నుండి 4 లక్షల వరకు వివిధ స్థాయిలలో ఎంపికయ్యారని తెలిపారు. ఇలా ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి వరవాణి ద్వారా అభినందించారు. వివిధ విభాగాధిపతులు, భోధన, భోధనేతర సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు.

# పిఆర్‌టియు మండల అధ్యక్షునిగా చంద్రశేఖర్ ఎన్నిక

కొండమల్లేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త

దేవరకొండ డివిజన్ సర్వసభ్య సమావేశంలో పిఆర్‌టియు తెలంగాణ కొండమల్లేపల్లి మండల అధ్యక్షునిగా పిల్లుట్ల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గిరి లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా అంజాచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పిఆర్‌టియు నూతన మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పిఆర్‌టియు బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన జిల్లా పిఆర్‌టియు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రించాలి

కొండమల్లేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుంచి అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలు, కళాశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని ఫీజు నియంత్రించాలని ఆల్‌ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ వ్యవస్థాపకులు రమావత్ సేవానాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడ్మిషన్ల కోసం ప్రైవేటే పాఠశాల ఉపాధ్యాయులు సేల్స్ మెన్‌లాగా గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ అడ్మిషన్లు చేయించుకుని వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు కళాశాలల్లో ఎలాంటి ఫీజులు లేవంటూ ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌పై విద్య అందిస్తామని నమ్మించి అడ్మిషన్ చేయించుకుని తర్వాత మెటీరియల్, ల్యాబ్, ప్రాక్టికల్, ఎగ్జామ్‌లు, రికార్డులని చెప్తూ విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద ఫీజులు వసూలు చేస్తూ నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల, కళాశాలల్లో కనీస వసతులు కూడా కల్పించకుండా కేవలం ఫీజులనే దృష్టిపెట్టి విద్యను వ్యాపారంగా మార్చుతున్నారని అన్నారు. పేద విద్యార్థులను ఫీజుల దోపిడికి గురికాకుండా ప్రభుత్వం వీటిపై తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి

**- రోళ్లవారిగూడెంలో మలి విడత బడిబాట**

నేరేడుచర్లటౌన్ జూన్ 14 ప్రభాతవార్త

ఆచార్య జయశంకర్ బడిబాట మలి విడత కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల దిర్శించర్ల ఆధ్వర్యంలో బుధవారం రోళ్లవారిగూడెం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కట్ట శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కై ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సర్కార్ బడుల్లో లభ్యమయ్యే విద్య, సౌకర్యాలు తదితర అంశాలను పొందుపరిచిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కోఆప్షన్ సభ్యులు షేక్ దాదాసాహెబ్, ఉపాధ్యాయులు జె. శ్రీనివాస్, ఎస్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి పాల్గొన్నారు.



# జర్నలిస్టులు సమాజ నిర్దేశకులు

కొండమల్లేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త

జర్నలిస్టులు సమాజ నిర్దేశకులని ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన ప్రింట్ మీడియా జర్నలిస్టులు 12మందికి ఒకొక్కరికి రూ.5లక్షల ప్రమాద భీమా పాలసీ పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారధులని అన్నారు. సమాజంలో జరిగే అవినీతి, ప్రజల సమస్యలను ఆరాతీసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండల జర్నలిస్టులకు తమ సహాయంగా వారి కుటుంబాలకు ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే భీమా పాలసీ చేయించామని అన్నారు. అత్యవసర సమయంలో బీమా పాలసీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మంగ్యానాయక్, సేవా నాయక్, ఎండి ఖదీర్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు తదితరులున్నారు.

# ఉచిత బస్‌పాస్‌ల పంపిణి

చండూరు,14జూన్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలో గల బస్టాండ్‌లో వికలాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. 3వేల రూపాలు ఫించన్ తీసుకునే వికలాంగులకు బుధవారం వెంకటరెడ్డి ఉచిత బస్‌పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వేల రూపాయల ఫించన్ పొందే అర్హులందరూ ఉచిత బస్‌పాస్ సౌకర్యాన్ని పొందాలన్నారు.

# తెలంగాణ అనంతరం రాష్ట్ర ప్రగతి దేశంలోనే అగ్రగామి

మర్రిగూడ, జూన్ 14 ప్రభాతవార్త

2014 తెలంగాణ సాధించుకున్న తరువాత దేశంలోనే సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గనిర్దేశంలో దేశానికి రోల్ మోడల్‌గా ఆరోగ్య తెలంగాణ మారిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజా వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేళ్లలోనే వైద్య ఆరోగ్య రంగం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. గర్భిణీలకు ఇచ్చే న్యూట్రిషన్ కిట్‌లు ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలి అడుగులు వేయడం జరిగిందన్నారు. కెసిఆర్ కిట్‌తో పాటు రూ. 13 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపమని, స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రంగానికి కొత్త రూపమని ఆయన తెలిపారు.



కెసిఆర్ కిట్‌ల నుండి న్యూట్రిషన్ కిట్‌ల వరకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. డయాలసిస్ సెంటర్‌ల నుండి డయాగ్నొస్టిక్ కేంద్రాల వరకు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ ప్రస్థానం దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయమన్నారు. ఒకేసారి ప్రభుత్వ రంగంలో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణానికి శ్రీకారం దేశ చరిత్రలోనే ఒక సరికొత్త విప్లవమన్నారు. జిల్లాకో మెడికల్ కాలేజి సంకల్పం డాక్టర్ కావాలన్న విద్యార్థుల కలలను సాకారం చేసిన ప్రభుతవ్వమన్నారు. బడ్జెట్‌లో వైద్య రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో బంగారు బాట వేస్తుందన్నారు. కరోనా కాలంలో ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన తీరు అపూర్వమని ఆయన అన్నారు. పేదల వద్దకే కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. పల్లె, బస్తీ దవాఖానాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం ఏటా వంద కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలు అందించిన వారిని ఎమ్మెల్యే శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయా పార్టీల నుండి మాతృ సంస్థలోకి వలసలు

మర్రిగూడ, జూన్ 14 ప్రభాతవార్త



మండలంలోని శివన్నగూడెం గ్రామంలో మాజీ ఎంపిపి లఫంగి వజ్రమ్మ సాగర్ ఆధ్వర్యంలో 150 నుండి 200 మంది కార్యకర్తలు మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి చల్లమల కృష్ణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు ఉప ఎన్నికల్లో నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపిలోకి, బిఆర్ఎస్‌లోకి చేరిన మరికొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు శివన్నగూడ గ్రామం నుండి తమ మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుగా ఉన్న చిట్యాల రంగారెడ్డితో సహా పలువురు తమ మాతృ సంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి చేరుతున్నామని అధికారకంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దం నర్సింహగౌడ్, ఆనందరావు, పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ విషయంపై సీనియర్ నాయకులను గాను, మునుగోడు కాంగ్రెస్ ఇంచార్జి చలమల కృష్ణారెడ్డిని చరవాణిలో ప్రభాతవార్త సంప్రదించగా స్పందించకపోవడం గమనార్హం.

## జాప్యం లేకుండా పత్రాలు జారీ చేయాలంటూ ధర్నా

రాజాపేట ప్రభాతవార్త:

కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఎలాంటి జాప్యం లేకుండా సకాలంలో అందించాలంటూ బుధవారం రాజాపేటలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. బీసీ, ఇతర కులాలకు చెందిన వారికి ప్రభుత్వం రూ.లక్ష రుణం ఇస్తామని, 20వ తేదీలోగా ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరుతుండగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ సర్టిఫికెట్ల కోసం తిరుగుతున్నారని వారు ఆరోపించారు. వెంటనే ఇవ్వాలని కోరుతూ తహసిల్దార్ పొదిల రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సర్టిఫికెట్ల జారీకి ఎలాంటి జాప్యం జరగడం లేదని, ఏ రోజుకు ఆరోజే పూర్తి చేస్తున్నామని తహసిల్దార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు ఇంజ మహేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రోత్సాహకాలు అన్ని బిసి కులాలకు అందజేయాలి

నిడమనూరు, జూన్ 14 ప్రభాతవార్త



ప్రభుత వ్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ కులాలకు ఇస్తున్న ప్రోత్సాహక నిధులను ప్రస్తుతం 15 కులాలకే పరిమితం చేసిందని బీసీ వర్గాల్లో పరిమితం చేసిందని, బీసీ వర్గాల్లో ఉన్న సుమారు 136 కులాలకు కూడా వర్తింపజేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలోని బిసిలలోని 15 కులాలకు మాత్రమే తొలి విడతలో కుటుంబానికి లక్ష రూపాయలు ప్రోత్సాహక గ్రాంట్‌లను ఇస్తామని ప్రకటించిందన్నారు. ధరఖాస్తుల గడువును జూలై 15వ తేదీ వరకు పొడిగించాలన్నారు. లబ్ధిదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని మీ సేవ కేంద్రాల్లో అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, లబ్ధిదారుల ఎంపికలో పైరవీకారుల పాత్ర ఎక్కువైందని వారు విమర్శించారు. ఈ సమావేశంలో కోమండ్ల గురవయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, ముత్యాల కేశవులు, వింజమూరు పుల్లయ్య పాల్గొన్నారు.

## పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కనగల్, జూన్ 14 ప్రభాతవార్త

విద్యార్థుల తల్లిద ండ్రులను మోసం చేస్తున్న ఏకశిల కార్పోరేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు పేర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ శాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వారి ఇష్టారాజ్యంగా ఏకశిల పాఠశాల యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆరోపించారు. స్టేట్ సిలబస్ పర్మిషన్‌తో సిబిఎస్ఈ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న సదరు పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో నవీన్‌రెడ్డి, అజయ్, పాష, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద శిక్షణ కొరకు ధరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట టౌన్, జూన్ 14 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరంలో న్యాయవాద వృత్తిలో మూడు సంవత్సరాల శిక్షణ కొరకు జిల్లాలోని ఎస్సీ కులాలకు చెందిన న్యాయవాద పట్టభద్రుల నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి తెలిపారు. ఈ శిక్షణకు న్యాయశాస్త్రంలో డిగ్రీ ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలకు మించని ఎస్సీ అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ కాలంలో నెలకు రూ. 1000 చొప్పున స్టైఫ ండ్, పుస్తకాల కొనుగోలు కొరకు ఒకసారి మాత్రమే రూ. 6 వేలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.

## విప్లవ పోరాటాలకు వేగు చుక్క చెగువేరా

సూర్యాపేట టౌన్, జూన్ 14 ప్రభాతవార్త

విప్లవ పోరాటాలకు చెగువేరా వేగుచుక్క లాంటి వాడని, చెగువేరా స్ఫూర్తితో సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంకగా విప్లవ పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. బుధవారం చెగువేరా 92వ జయంతి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహసానికి మారుపేరుగా ఉండి మంచి పరిపాలనాధ్యక్షుడిగా, అంతకు మించి సైనిక యువకర్తగా, మానవతావాదిగా అందరికీ స్ఫూర్తినిచ్చే మార్గదర్శకుడు చెగువేరా అన్నారు. సా మ్రాజ్యవాదం, పెట్టుబడిదారి వర్గ దోపిడి నుండి ప్రజలను విముక్తి చేయాలని జీవించినంత కాలం పరితపించాడన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో జరుగుతున్న దోపిడికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలు తిరిగి కార్మిక కర్షకులు చైతన్యం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, ఎలుగూరి గోవింద్, చిన్నపంగి నర్సయ్య, వీరబోయిన రవి, నల్లమేకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కెక్కిరేణి నాగయ్యగౌడ్

సూర్యాపేట రూరల్, జూన్ 14 ప్రభాతవార్త



తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడిగా కెక్కిరేణి నాగయ్య గౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయంలో నాగయ్యగౌడ్‌ను మంత్రి జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత సహకార సంఘం చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, జడ్పీ వైస్ చైర్మన్ గోపగోని వెంకట నారాయణగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బైరు వెంకన్నగౌడ్, బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, కటికం శ్రీనివాస్‌గౌడ్, పల్స వెంకన్నగౌడ్, కెక్కిరేణి సత్యనారాయణగౌడ్, ఎల్గూరి రాంబాబుగౌడ్, రమా కిరణ్‌గౌడ్, అనంతుల నాగరాజుగౌడ్, కెక్కిరేణి అనంద్‌రావు, రాపర్తి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక లావాదేవీలకు బ్యాంకులను సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త



ప్రజలు తమ ఆర్థిక అవసరాలకోసం దళారులను కాకుండా బ్యాంకులను ఉపయోగించుకోవాలని అధిక వడ్డీలకు వేరే వ్యాపారులను ఆశ్రయించి మోసాలకు గురికాకుండా ఉండాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐడిబిఐ బ్యాంకు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. రైతులకు ఇతరత్రా అవసరాలకు కూడా తక్కువ వడ్డీలతో బ్యాంకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ,స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, బ్యాంకు యాజమాన్యం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్‌లో చేరికలే నిదర్శనం..

**-హుజూర్‌నగర్ శాసనసభ్యులు సైదిరెడ్డి**

**- మండలంలో సుడిగాలి పర్యటన**

**- వైకుంఠాపురంలో పంచాయితీ భవనానికి భూమిపూజ**



నేరేడుచర్లటౌన్ జూన్ 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీలో చేరికలే నిదర్శనమని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మండలంలో సుడిగాలి పర్యటన చేసి వివిధ గ్రామాలలో జరిగిన కార్య క్రమాలలో పాల్గొన్నారు. మొదట పెంచికల్‌దిన్నె గ్రామంలో వివిధ పార్టీలనుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు గులాబి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు వైకుంఠాపురం గ్రామంలో రూ.20 లక్షల ఉపాధి నిధులతో చేపడుతున్న గ్రామపంచాయితీ భవనానికి భూమిపూజ చేశారు. తదనంతరం సోమారం గ్రామంలో కాటమయ్యస్వామి ఐదవ వార్షికోత్సవ వేడుకలలో ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి మాట్లాడుతూ సహజంగా ఎన్నికల సమయంలోనే పార్టీలో చేరికలు జరుగుతుంటాయని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇందుకు నిదర్శనమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అజేయశక్తిగా ఎదిగిందనడంలో సందేహం లేదన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకాన్ని అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఆయా కార్య క్రమాలలో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, వైకుంఠపురం, కల్లూరు, పెంచికల్ దిన్నె, బక్కయ్యగూడెం గ్రామాల సర్పంచ్‌లు తాటికొండ అమృతారెడ్డి, పల్లెపంగ నాగరాజు, సుంకర వాణి శ్రీరామ్మూర్తి, కరణం ఉమ, ఉపసర్పంచ్ కరణం నరసయ్య, ఎంపిటిసి మండల రాజేష్, చిల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ అనంత్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గురవయ్య, సుదర్శన్, జగతయ్య, మల్లారెడ్డి, కరణం అరవిండ్, శానం రామయ్య, కరణం భద్రయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళతాం - శివాజీ సేన

నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీకి ఆదాయం తెచ్చిపెడుతూ నిత్యం ప్రజలకు కూరగాయల అంగడిగా అందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంత అవుతుందని అక్రమ కట్టడాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్రీయ శివాజి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు తాడోజు శ్రీనివాసాచారి జిల్లా కలెక్టర్‌ను కోరారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని 2,840 చ.గజాల స్థలం గ్రామ పంచాయితీకి చెందిన స్థలం కాగా అక్కడ భూమిని ఆక్రమించి అక్రమకట్టడాలకు పాల్పడున్న విషయాన్ని ఆయనకు వివరించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే సుప్రీం కోర్టుకైనా వెళతాం అని న్యాయ పోరాటం చేస్తామని ఆయన అన్నారు. అంగడి స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా ఉద్యమించడానికి వచ్చిన పట్టణ ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపి నిధులతో రోడ్డు నిర్మాణం చేపడతా

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నార్కట్‌పల్లి, జూన్ 14 ప్రభాతవార్త



మండలంలోని చిన్నతుమ్మలగూడెం, మాంద్ర, కక్కిరేణి గ్రామాల శివారు స్వర్ణగిరి శ్రీశ్రీశ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి అదేవిధంగా ఆలయానికి వచ్చే రహదారికి ఎంపి నిధులతో రోడ్డు నిర్మాణం చేపడతానిని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, అక్కెనపల్లి సర్పంచ్ మాదాసు చంద్రశేఖర్, ఏపి లింగోటం సర్పంచ్ నూకల శంకర్ కొండపాక గూడెం సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్, ఎంపిటిసిలు ఉంద్ర భాగ్యమ్మ -లింగారెడ్డి, బొక్క కనకమ్మ - భూపాల్ రెడ్డి, కొంపల్లి సైదులు, చింత శరత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ , దొండ రమేశ్, మేడి శ్రీనివాస్, కావటి పరశురాములు, బొడిగె స్వామి, జిల్లా చిన్న, సూరబోయిన ప్రసాద్, శ్రీపతి గణేష్, రూపని శ్రీను వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన భువనగిరి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్ కోడలు వివాహాన్ని బోగారం గ్రామంలోని ఉదయలక్ష్మి గార్డెన్‌లో బుధవారం నిర్వహించగా ఆ విహానికి ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, టెస్కాబ్ రాష్ట్ర వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో రైతుబంధు మండల కన్వీనర్ కొమిరిశెట్టి నరసింహులు, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 14 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాధమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 14 ప్రభాతవార్త



మండలంలోని అమరవరం గ్రామం ప్రాధమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి పాల్గొన్నారు. తదనంతరం సర ్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రాధమిక పాఠశాల మన ఊరు, మనబడి కింద సుమారు రూ.50లక్షలతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లింగగిరి జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, పురుషోత్తం, సోమశేఖర్, విద్యార్థిని విదా ్యర్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 14 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో బుధవారం శ్రీనల ్లకట్ట కంఠమహేశ్వరస్వామి ఆలయ ఆవరణపరిధిలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఆవిష్కరణలో తిప్పర్తి మాజీ జడ్‌పిటిసి తండు సైదులుగౌడ్, నారగోని శంకర్‌గౌడ్, సర ్పంచ్ షేక్ సలీమారంజాన్‌లు పాల్గొని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేశ్‌ముఖ్ అరుణ్‌కుమార్, షేక్ అలీ, ఆలయ పెద్దగౌడ్ సోమగాని గురవయ్యగౌడ్, చైర్మన్ సురభి హుస్సేన్‌గౌడ్, సారాగౌడ్, యరగాని సైదులుగౌడ్, బత్తిని గోపాలంగౌడ్, యరగాని వెంకటేశ్వర్లుగౌడ్, పూర్ణగౌడ్, అంకాలుగౌడ్, ఉపేందర్‌గౌడ్, నాగేశ్వరరావుగౌడ్, మిన్నయ్య, నర్సింహారావుగౌడ్, గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి ఆమాత్యుల పర్యటనలో ..

## అభివృద్ధి పనులకు నిధుల వరద కురవాలి

## వరాల జల్లుల కోసం గుండాల ప్రజానీకం ఎదురుచూపులు



**గుండాల, ప్రభాతవార్త :** నేడు గుండాల మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి పర్యటిస్తున్న అతిరథ మహారధులుక గుండాల మండల ప్రజానీకం నుండి అందుకోండి సమస్యల మాల. మీ పర్యటనతోనైనా మా సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గానికి నిధుల వర్షం కురిపిస్తారని సవినయంగా విన్నవించుకుంటున్నారు. ప్రధానంగా గుండాల మండలం తుర్కలషాపురం గ్రామ ప్రజానీకం దశాబ్ధాల తరబడి నుండి బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం పడరాని పాట్లుపడుతున్నారు. తుర్కలశాపురం గ్రామం నుండి బండ కొత్తపల్లి వెళ్ళే దారి మధ్యలో ప్రవహించే బిక్కేరు వాగుపై బ్రిడ్జి లేకపోవడంతో ఏ కొద్ది పాటి వరద నీటి ప్రవాహం వచ్చినా సుమారు 25 కిలోమీటర్లు దూరం తిరిగి వెళ్ళి మూగ జీవాలను కాసాడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్యల నుండి గట్టెక్కించి తమను ఆదుకోవాలని కోరుతూ ఇటీవల వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయా పార్టీల జెండాలను పక్కనపెట్టి స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సారథ్యంలో టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకుని తమ చిరకాల సమస్య తీర్చుకోవాలని లిఖితపూర్వకంగా విన్నవించుకున్నారు. ఇట్టి సమస్య పరిష్కరించే మార్గంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్‌లను తయారు చేయించి నిధుల మంజూరుకు ప్రత్యేక దృష్టి సారించారు. నేడు మండలంలో పర్యటిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నోటిన ఉండి తుర్కలశాపురం గ్రామంలో నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు ప్రకటన కోసం ఆ గ్రామ స్థానికులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇట్టి సమస్య పరిష్కారం కోసం జెండాలను పక్కన పెట్టి గ్రామ అభివృద్ధిలో ఒక తాటిపైకి వచ్చి ఎమ్మెల్యే నాయకత్వంలో గ్రామ అభివృద్ధిని చేపట్టుకుందామని ముందుకు కదిలి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలిచే కార్యక్రమంలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఇదే గ్రామం నుండి ఇరుకురాళ్ళగూడెం మీదుగా పెద్దపడిశాల గ్రామానికి వెళ్ళే మట్టిరోడ్లు ఏ కొద్దిపాటి వర్షం వచ్చిన అడుగు తీసి అడుగు వేయలేనంత అధ్వానంగా ఈ రోడ్డు మారింది. ఇట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని నేడు మండలంలో పర్యటించే ప్రజాప్రతినిధులకు ఆ గ్రామ స్తానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉంటే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరుతో పాటు గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సివిల్ ఆసుపత్రిలో మార్చడంతో పాటు ప్రభుత్వ స్థలాలు కలిగిన గుండాల, అంబాలు, మాసాన్‌పల్లి, వంగాల, మరిపడగ, సుద్దాల తదితర గ్రామాల్లో నిలువ నీడ లేని లబ్ధిదారులతో పాటు దశాబ్ధకాలం నుండి పనిచేస్తున్న జర్నలిస్టులకు మండల కేంద్రంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయడంతో పాటు సదరు ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా అనుభవం కలిగిన కాంట్రాక్టర్‌లను ముందుకు వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆయా గ్రామాల లబ్ధిదారులతో పాటు జర్నలిస్టులు విజ్ఞప్తి చేశారు. గుంతలమయంగా మారిన గుండాల మండల కేంద్రం నుండి వయా గంగాపురం మీదుగా సూర్యాపేట క్రాస్ రోడ్డు వరకు మండలం కేంద్రం నుండి వయా నూనెగూడెం కూడా మీదుగా జనగామ క్రాస్ రోడ్డు వరకు మండల కేంద్రం నుండి వయా తుర్కలషాపురం మీదుగా బండ కొత్తపల్లి నుంచి దేవరుప్పుల క్రాస్ రోడ్డు వరకు, జామ చెట్ల బావి క్రాస్ రోడ్డు నుండి వయా తుర్కలషాపురం వరకు వెళ్ళే రోడ్డు, జామ చెట్ల భావి క్రాస్ రోడ్డు నుండి వయా జామచెట్ల బావి మీదుగా అంబాలకు వెళ్ళే రోడ్డు, సీతారాంపురం క్రాస్‌రోడ్డు నుండి వయా మరిపడగ మీదుగా జనగామ క్రాస్ రోడ్డు వరకు, సీతారాంపురం నుండి వయా వెల్మజాలమీదుగా కొమ్మాయిపల్లి వెళ్ళే బీటు రోడ్డుకు స్థానిక ఎమ్మెల్యే నిధులు మంజూరు





చేసేలా పట్టు వదలని విక్రమార్కుల్లా సంబంధిత ప్రతిపాదనలను సిద్ధం చేసి పంచాయతీరాజ్ శాఖ మంత్రికి అందజేయడంతో పాటు అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించే పనుల్లో పూర్తిగా నిమగ్నమైనట్లు సమాచారం.

# రాజాపేట మండలంలో కాల్వల నిర్మాణానికి రూ.12.5కోట్లు మంజూరు



### -6500 ఎకరాలకు ఆగస్టులో సాగునీరు

### -గోదావరి జలాలలో ఎనిమిది చెరువులకు నీటి సరఫరా

### -తీరనున్న రాజాపేట రైతుల కష్టాలు, నెరవేరనున్న రాజాపేట వాసుల చిరకాల స్వప్నం

### -ప్రభుత్వ విఫ్ సునీత మహేందర్‌రెడ్డి

**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేట మండలానికి గోదావరి సాగునీరు జలాలు ఆగస్టు మొదటి మాసంలో రానున్నాయి. దీంతో మండలంలోని ఎనిమిది చెరువులు నిండనున్నాయి. 6500 ఎకరాల వరకు సాగునీరు రానుంది. రూ.12.5కోట్ల నిధుల మంజూరి అయ్యాయి. 132 మంది రైతుల నుండి భూసేకరణ చేసాం, రైతులు, మండల ప్రజల చిరకాల స్వప్నం త్వరలో నెరవేరనుంది. అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి హరీష్‌రావులకు బుధవారం రాజాపేట మీడియా సమావేశంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 500 అడుగుల లోతుకుపైగా భూగర్భజలాలు ఉండగా 6 అడుగుల లోతుకు జరిగాయని అధికారుల సర్వేలో తెలిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 15వ ప్యాకేజీ నుండి రాజాపేట మండలానికి చెరువులు కుంటలు సాగునీరు రానిందని చెప్పారు. గండమల్ల చెరువు నుండి కురారం వరకు 19.5 కీలోమీటర్లు కాల్వలు అవుతున్నారని కొండేటి చెరువు వరకు పూర్తయిందన్నారు. దీంతో గంధమల్ల, నరసాపురం, మల్ల గూడెం, పాముకుంట, జాల, కురారం పరిధిలోని ఎనిమిది చెరుఇవులకు నీరు రానుందన్నారు. 132 మంది రైతుల నుండి భూసేకరణ జరగగా రూ.12.5కోట్ల మంజూరి అయ్యాయని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి సమస్య తీసుకువెళ్లిన వెంటనే పరిష్కారం కోసం నిధులు మంజూరు చేశారని, రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని ముఖ్యమంత్రి చేసినట్లు కొంగేడు సొంత చెప్పారు. ఆలేరు నియోజకవర్గంలోని మండలాలకు 14, 15, 16 ప్యాకేజీల ద్వారా సాగునీరు రానుందని వివరించారు. దీంతో మరింత సేద్యం పెరగనుందని చెప్పారు. దేశానికి అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఉదని, అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రుణపి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ చామకూర గోపాల్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగగ్రి రాజిరెడ్డి, మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ యాపిల్ అవార్డుపై ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత హర్షం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయానికి లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఇంటర్నేషనల్ బ్యూటిఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ క్షేత్రమైన యాదాద్రీషుని ప్రధానాలయాన్ని ఆరేళ్ళ పాటు స్వయంగా పరిశీలించి అద్భుత నిర్మాణం చేశారని, ఇప్పుడు ఈ క్షేత్రాన్ని ప్రపంచ దేశాల్లోని భక్తులు వచ్చి చూసిన తరువాత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డును యాదాద్రి క్షేత్రం దక్కించుకోవడంతో మరింత ఖ్యాతి పెరిగిందని, నిత్యం తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు, ఆస్ట్రేలియా, అమెరియా, కెనడా, అటవీ, మలేరియా వంటి దేశాలకు చెందిన భక్తులు సైతం అధికంగా దర్శించుకుంటున్నారని, సీఎం కేసిఆర్ ఎంతో కష్టపడి ఆలయాన్ని పునఃనిర్మాణం చేసినందుకు భక్తులు సంతోషపడ్డారని అన్నారు. ఇప్పుడు గ్రీన్ యాపిల్ అవార్డు రావడం పట్ల మరింత ఆనందాన్ని పొందుతున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఏ దేవాలయానికి ఈ అవార్డు రాలేదని, కానీ యాదాద్రి ఆలయానికి రావడం గొప్ప విషయమని, యాదాద్రీషుని ఆలయ అభివృద్ధితో నాతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సైతం భాగస్వాములు కావడం అదృష్టవంతులుగా భావిస్తున్నానని అన్నారు. స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయని, సీఎం కేసిఆర్ అభివృద్ధి సంక్షేమానికి నిదర్శనం ఈ అవార్డులే సాక్ష్యమని అన్నారు.

# డీసీపీ రైతులకు క్షమాపణ చెప్పాలి



### - బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండేది మరో ఆరు నెలలు మాత్రమే

### - ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**భువనగిరి, ప్రభాతవార్త :** త్రిబుల్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులు న్యాయం కోసం నిరసన తెలిపిన రైతులను అరెస్టు చేసి నాన్‌బెయిలబుల్ కేసులు బనాయించి చేతులకు సంకెళ్ళు వేసి కోర్టుకు తీసుకువచ్చిన కేసిఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి బేడీలు వేస్తారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. 14 రోజుల రిమాండ్ అనంతరం బెయిల్‌పై విడుదల అయిన నలుగురు రైతుల ఇళ్లలోకి వెళ్ళి ఎంపీ వెంకట్‌రెడ్డి పరామర్శించారు. సంకెళ్ళతో ఉన్న రైతులను చూసి రాష్ట్రంలోని రైతాంగమంతా కన్నీళ్ళు పెట్టుకుందని అన్నారు. మీకు అండగా తాను కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. బాధిత రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేద్దామని అన్నారు. రైతులకు బేడీలు వేయించిన అధికార పార్టీ నాయకులకు యాదాద్రి జిల్లాలో ఎలా తిరుగుతారో ప్రజలు చూసుకుంటారని అన్నారు. జైలుకెళ్ళిన రైతులు రైతులే కాదని డీసీపీ చేసిన ప్రకటన పట్ల ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీపీ తక్షనమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జైలుకెళ్ళిన వారంతా రైతులేనని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చెప్పిన విధంగా అధికారులు పని చేయకూడదని, అదేవిధంగా చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అది గుర్తుంచుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పోయేకాలం వచ్చిందని, కాబట్టి ఓఆర్‌ఆర్‌ను అమ్మేశాడని, దీంతోనే రాష్ట్రం ఎంత దివాలా స్థితిలో ఉందో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓఆర్‌ఆర్‌లు కేసిఆర్ లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని ఆరోపించారు. ఇప్పుడున్న ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరూ కూడా గెలిచే ప్రసక్తి లేదని ఆరు నెలల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని కోమటిరెడ్డి జోష్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో పీసీసీ జనరల్ సెక్రటరి పోత్నక్ ప్రమోద్‌కుమార్, టీపీసీసీ డెలిగేట్ తంగెళ్ళపల్లి రవికుమార్, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, బీబీ నగర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పల్లెర్ల యాదగిరి, పిట్టల బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు

తుంగతుర్తి 14 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిందని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్లో రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం వైద్య రంగంలో సాధించిన ప్రగతి దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ వైద్య రంగంలో పల్లె బస్తీ దవాఖానాలు, తెలంగాణ డయాగ్నస్టిక్, ఆరోగ్యశ్రీ, ఉచిత డయాలిసిస్, 108 అత్యవసర ఆరోగ్య రవాణా సేవలు, కెసిఆర్ కిట్, అందరికి కంటిచూపు అందించాలనే లక్ష్యంతో కెసిఆర్ కంటి వెలుగు, గ్రామీణ ప్రాంతాలలో అందరికి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో వైద్యరంగాన్ని నిలిపి దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజారోగ్యాన్ని పటిష్టం చేయడం కోసం బడ్జెట్‌లో 12300 కోట్లు కేటాయించి వైద్య రంగాన్ని బలోపేతం చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని ఐటీవల ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్రంలో 19 జిల్లాల్లో డయాగ్నస్టిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో తుంగతుర్తిలో ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని 45 కోట్ల నిధులతో వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో వంద పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు. కరోనా సమయంలో కరోనాకు ఎదురు నిలిచి ఆశా కార్యకర్తలు చేసిన కృషిని సమాజం ఎప్పటికి మరువలేదని అన్నారు. వారి వేతనాలు పెంచేందుకు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు. నియోజకవర్గంలో డయాలిసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సభలో పలువురు వ్యాధిగ్రస్తులు, వివిధ ఆరోగ్య సమస్యలను జయించిన వాళ్లు డాక్టర్ల సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. కిడ్నీ, కంటి వెలుగు, ప్రసూతి, వైద్యం చేయించుకొని నయమైన పేషెంట్లు వారి కుటుంబ సభ్యులు మాట్లాడారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు డాక్టర్లు, సిబ్బందికి ఎమ్మెల్యే కిషోర్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి కిరణ్‌కుమార్, జిల్లా వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ వర్షిని, డాక్టర్లు మమత, నాగునాయక్, సూరి, నర్సయ్య, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడిఓ భీమ్‌సింగ్ నాయక్, వివిధ మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, మార్కెట్ చైర్‌పర్సన్లు, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.





వైద్య రంగంలో అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన చర్యలతో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య తెలంగాణగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ఐదు మెడికల్ కాలేజీలు ఉండగా రాష్ట్రం ఏర్పడిన అనంతరం 21 మెడికల్ కాలేజీలు స్థాపించిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, వంద పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. గర్భిణీలలో పోషక ఆహార లోపం, రక్త హీనత లేకుండా కాపాడేందుకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ

# రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న కలెక్టర్

భువనగిరి, (ప్రభాతవార్త) :



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదవి బాధ్యతలు స్వీకరించి విజయవంతంగా రెండు సంవతసరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా తన ఛాంబర్‌లో ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. అందరి సహకారంతో రెండు సంవతసరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నానని, మున్ముందు కూడా అందరి అధికారుల సహకారంతో జిల్లా ప్రజలకు సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జీ.శ్రీనివాస్‌రెడ్డి, నాగేశ్వరచారి, జడ్పీసీఈవో కృష్ణారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు ఉపేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో నాగిరెడ్డి, డీఎం అండ్ హెచ్‌వో మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పటిష్ట చర్యలు

## -వివరాలు వెల్లడించిన సీ.ఐ కే.శివ శంకర్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు యాదాద్రి ట్రాఫిక్ సీఐ కే.శివశంకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యాదాద్రి ట్రాఫిక్ పీఎస్ పరిధిలో వంగపల్లి గ్రామ సమీపంలో నేషనల్ హైవే 163పై ఉన్న మోటకొండూర్ చౌరస్తా వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగిన చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవ్వడంతో ఈ ప్రమాదాలను అరికట్టేందుకు గతంలో ఎల్ అండ్ టీ వారి సహకారంతో రిఫ్లెక్టివ్ స్టడీస్‌ని ఏర్పాటు చేశామని, కానీ ఆశించిన ప్రయోజనం లేనందున నేషనల్ హైవే అథారిటీ వరంగల్ బ్రాంచ్ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవిను సంప్రదించి ఇచ్చట బ్లింకర్లు, బ్యారెల్స్ బిగ్గాగా అమర్చినట్లయితే కొంతవరకు ప్రమాదాలు అరికట్టవచ్చునని కోరగా వారు స్పందించి ఈ మోటకొండూర్ చౌరస్తా వద్ద బ్లింకర్లుతో పాటు రోడ్డుకు ఇరువైపులా బ్యారెల్స్‌ను బిగ్గాగ్ ఆర్డర్‌లో అమర్చడం జరిగిందని, రాత్రి పూట ఇవి స్పష్టంగా కనిపించేందుకు మేము వాటిపై అదనంగా రేడియం స్టిక్కర్లను అతికించామని వివరించారు. సామాన్య ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ సూచికలను, రోడ్డు భద్రత నియమాలకు సంబంధించినటువంటి సూచికలను గమనిస్తూ ప్రయాణి చేయాలని, అలాగే ముఖ్యంగా రాత్రిపూట ప్రయాణం చేసేవారు బ్లింకర్లు ఉన్నచోట తప్పనిసరిగా వేగాన్ని తగ్గించుకుని మెల్లగా రోడ్డు దాటాలని, ఎక్కడైనా కోన్స్ గాని, బారికేడ్స్ గాని, బ్యారెల్స్ గాని రోడ్డుపైన అమర్చిన ప్రదేశంలో నెమ్మదిగా వెళ్ళి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవడం తమ వంతు బాధ్యతగా గుర్తించి నడుచుకోవాలని ప్రజలను యాదాద్రి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ రాచకొండ పోలీసు స్టేషన్ తరువున విజ్ఞప్తి చేశారు.

# అర్హులైన పేదలకు డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిలపక్షాలను కలుపుకొని పోరాటం కొనసాగిస్తాం

మోతె, జూన్ 14, (ప్రభాతవార్త):

అర్హులైన పేదలకు డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిల పక్ష పార్టీలను కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు. బుధవారం అర్హులైన పేదలందరికీ డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ఆమె సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. మండలంలోని రావిపహాడ్, అప్పన్నగూడెం, విభలాపురం, గ్రామాల్లో నిర్మించిన 150 ఇండ్లను అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ నాలుగు గ్రామాల్లో దళితులు, బడుగు, బలహీన వర్గాలు, వికలాంగులు, ఒంటరి మహిళలు ఉన్నారని వారికి కాకుండా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఉన్నవారికి డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇచ్చారో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిదులు సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పన్నగూడెం గ్రామంలో లబ్దిదారుల లిస్టు పైనల్ కాకుండా చాలామంది అక్రమంగా డబల్‌బెడ్ రూమ్ ఇళ్లను ఆక్రమించుకొని అందులో నివాసం ఉంటున్నారని అధికారులు వారిని వెంటనే ఆ నివాసాల నుండి తొలగించి అక్రమంగా చొరబాటుకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేషన్‌కార్డులు సైతం లేని వారికి డబల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు. డబల్‌బెడ్ రూమ్



ఇల్లు సాధించేంతవరకు అఖిలపక్షాలు, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉపతాసిల్దార్ సూర్యయ్యకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు, కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్‌నాయక్, దనియాకుల శ్రీకాంత్ వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మండల నాయకులు ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, కోట సుధాకర్‌రెడ్డి, కోట మదుసుదన్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి మండల కార్యదర్శి ములుకూరి గోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.

# కుల,ఆదాయ ధృవీకరణపత్రాలను తక్షణమే అందించాలి

డిండి, జూన్ 14 (ప్రభాతవార్త)

విద్యార్థిని విద్యార్థులకు, కులవృత్తుల వారికి తక్షణమే ఆదాయ,కుల ధృవీకరణపత్రాలను అందజేయాలని కోరుతూ బుధవారం ఎఐవైఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఎస్.వినయ్‌కుమార్‌లు మాట్లాడుతూ కుల,ఆదాయ ధృవీకరణపత్రాల కోసం విద్యార్థిని విద్యార్థుల గత వారం,పదిరోజుల క్రితం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇంతవరకు అందజేయాలేదని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కులవృత్తుల వారికి రుణాలను అందజేస్తామని చెప్పి నేటి వరకు దరఖాస్తు చేసుకున్నవారికి సర్టిఫికెట్లను అందజేయడంలేదని, తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ధృవీకరణపత్రాలను అందించాలని డిమాండ్ చేశారు.



# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని లక్ష్మి గార్డెన్‌లో జరిగిన వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అలాగే కేసిఆర్ కిట్, కంటి వెలుగు పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులు ప్రభుత్వం పట్ల తమ ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావుకి కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడారు. అలాగే ప్రతిభ కనబరిచిన వైద్య శాఖ సిబ్బందిని సర్టిఫికేట్‌లు, మెమొంటోలు అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డితోపాటు నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ యం. సైదిరెడ్డి, వైస్ చైర్మన్



అబ్బగోని రమేష్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కొండల్ రావు, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.రాజకుమారి, డిప్యూటి డియంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం

నకిరేకల్, జూన్ 14, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన బుధవారం నకిరేకల్‌లోని తాటికల్ ఫ్లై ఓవర్ వద్ద చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాటికల్ గ్రామానికి చెందిన నల్లమాద రాజు (28), భీమనబోయిన విజయ్‌కుమార్ (34) బుధవారం నకిరేకల్‌కు వెళ్తున్నారు. నకిరేకల్ సమీపంలో ఉన్న ఫ్లై ఓవర్ వద్దకు వెళ్ళగానే వెనుక నుంచి అతి వేగంగా నల్లగొండ నుంచి వస్తున్న స్కార్పియో వాహనం ముందు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టింది. ఫై ఓవర్ కింద ఆగి ఉన్న షిఫ్ట కారును కూడా స్కార్పియో వాహనం డీకొట్టింది. ఈ ఘటనలో బైక్ మీదు వెళ్తున్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. షిఫ్ట





వాహనంలో ఉన్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి ప్రమాద వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి సందర్శించారు.

# పేద ప్రజల వైద్యం ఆరోగ్యం గాలికొదిలేసి ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తు వైద్య ఆరోగ్య దినోత్సవం ఎలా జరుపుతారు

నకిరేకల్, జూన్ 14, ప్రభాతవార్త:

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్య దినోత్సవం చేయటానికి నకిరేకల్ నియోజకవర్గంలో వైద్య ఆరోగ్యం గాలికొదిలేసి పేద, మధ్య తరగతి ప్రజలు వచ్చే ప్రభుత్వం ఆసుత్రులను ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు వైద్య ఆరోగ్య దినోత్సవం ఎలా చేస్తారు అని అన్నారు. నిత్యం వందలాది మంది పేద, మధ్య తరగతి వర్గాల రోగులు వచ్చే నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినా కూడా ఇప్పటి వరకు కనీస సౌకర్యాలు కల్పించలేదు. రోగానికి తగ్గ మందులు ఉండవు ఏరోగానికి పోయిన జ్వరం టాబ్లెట్‌లు, పరగడుపున టాబ్లెట్‌లు, దగ్గు టానిక్ మాత్రమే ఇస్తారు. నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని నత్తనడకన సాగుతోందన్నారు. రామన్నపేట ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకుంది వాన కురిస్తే ఆసుపత్రికి మొత్తం నీళ్ళలోనే ఉంటది. మండలానికి 30 పడకల ఆసుపత్రి కడతామని ఇప్పటి వరకు అతీగతి



లేదు. ఇప్పటికైన ప్రభుత్వ ఆసుపత్రులను ప్రక్షాళన చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడి అప్పుడు వైద్య ఆరోగ్య దినోత్సవం జరుపుకోవాలని కాంగ్రెస్‌పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ డిమాండ్ చేశారు.

# రెవెన్యూ కార్యాలయంలో నిలిచిన ఆన్‌లైన్ సేవలు

చింతపల్లి ,14జూన్,ప్రభాతవార్త:

చింతపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్‌లైన్ సేవలు నిలిచిపోవడంతో కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలకు వచ్చే విద్యార్థులకు,బిసి కుల వృత్తులవారికి అంతరాయం ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బిసి కుల వృత్తులవారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించింది. ఇందుకుగాను అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవడానికి ముఖ్యంగా కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు కావాలి.అదేవిదంగా విద్యార్థులు వివిద పాఠశాలలో చేరడానికి సైతం ధృవపత్రాలు అవసరం.అయితే మీ సేవనందు అప్లై చేసుకుని,తహసీల్దార్ కార్యాలయంలో అప్రూవల్ చేయించుకోవడానికి వెళితే సర్వర్ గత రెండురోజులుగా నిలిచిపోయిందని కంప్యూటర్ ఆపరేటర్లు, అధికారులు చెప్తున్నారు.ప్రభుత్వం ఓ పక్క ఈ నెల20వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అనడంతో లక్ష రూపాయల ఆర్థికసాయం అందదేమోనని బిసి కులవృత్తులవారు ఆంధోళన చెందుతున్నారు. రాష్ట్ర




ప్రభుత్వం ధరకాస్తు చేసుకోమని చెప్పి, ఇలా సర్వర్‌లు నిలిచిపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సర్వర్ సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మహిళలకు చీరల పంపిణీ

శాలిగౌరారం 14 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఎస్ఐ సతీష్ అన్నారు. బుధవారం మండలంలోని ఎన్‌జి.కొత్తపల్లి గ్రామంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ శాలిగౌరారం మండల కమిటీ ఆధ్వర్యంలో దాతలు వీపురి చైతన్యభారతి, గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, కట్టంగూరి సురేందర్‌రెడ్డి సహకారంతో కీ.శే.విద్యాభారతి, గడ్డం రాంరెడ్డి, కట్టంగూరి మోహన్‌రెడ్డి, బూడిద ముత్తమ్మ జ్ఞాపకార్థం 80 మంది నిరుపేద వితంతు మహిళలకు మరియు కోలాట బృందానికి ఉచితంగా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓగొట్టి మల్లమ్మ, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మెన్ షేక్ మోదిన్ పాష, కన్వీనర్ వీపూరి పరంకుశం, జనరల్ సెక్రటరీ గుండె జనార్ధన్, ఉమ్మడి నల్గొండ జిల్లా మహిళ చైర్మెన్ మదన్ స్వప్న, జనరల్ సెక్రటరీ బరపటి సునిత, సూర్యాపేట జిల్లా కన్వీనర్ బాబు, శాలిగౌరారం మండల కమిటీ ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మెన్ అల్లే రాములు, మాజీ కో ఆప్షన్ మెంబర్ దాసరి దేవచిత్తం, సిర్పంగి సత్యం, యువజన సంఘం నాయకులు కృష్ణసాయి, పరమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వఛనం

మోతె, జూన్ 14, ప్రభాతవార్త:



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వఛనం అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని రంగాపురం తండా గ్రామంలో, బొడ్రాయి ప్రతిస్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్ధశ వచ్చింది అని సనాతన హిందూ దర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, సర్పంచులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయం

తిప్పర్తి, జూన్14, ప్రభాతవార్త:



గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నూకలవారిగూడెం నుంచి బుసిరెడ్డిగూడెం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నిధుల నుండి రూ. 10లక్షలతో మట్టిరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం పల్లెల్లో ప్రగతి కనువిందు చేస్తుందని ఇది వరకు లేని సంక్షేమ అభివృద్ధి ఫలాలు పేదలకు అందుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా, నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రొట్టెల రమేషన, మాజీ సర్పంచ్ జాకటి మోష, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుండెబోయిన సైదులు నాగరాజు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

# తంగేళ్లగూడెంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

## మంత్రి సహకారంతో మహా అన్నదానం

పెన్‌పహాడ్, జూన్ 14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తంగేళ్ల గూడెం గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కాంఠమహేశ్వర సూరంబ, వన మైసమ్మ, వన ఎల్లమ్మ, పోతురాజు, కోడిపుంజు, విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాల గత మూడు రోజులుగా నిర్వహిస్తుండగా బుధవారం విగ్రహాల ప్రతిష్టను నిర్వాహకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం రాత్రి పురవిధుల్లో విగ్రహాల ఊరేగింపు నిర్వహించి విగ్రహాలకు గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం నుండి జలబిందెల ద్వారా జలాభిషేకం చేశారు. విగ్రహాల ఊరేగింపు నిర్వహించి విగ్రహాలకు గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబం నుండి జలబిందెల ద్వారా జలాభిషేకం చేశారు. విగ్రహాల ప్రతిష్టాపన సమయంలో భక్తుల శివనామా స్మరణతో ఆలయం పోటేతింది. బందుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది ఆలయం వద్దకు విచ్చేసిన భక్తులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వేల కంఠమహేశ్వర సూరంబ దేవతల కళ్యాణం శాస్త్రోక్తంగా జెట్టిల చేతుల మీదుగా కన్నుల పండుగగా జరిపించారు. అనంతరం బోనాలను బాజా భజంత్రిల నడుమ డిజే చెప్పులతో నైవేద్యంగా సమర్పించారు. మంత్రి జగదీష్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే ఈశ్వరమ్మ దర్మయ్య, ఉపసర్పంచ్ దేశగాని శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు దేశగాని నర్సయ్య, అబ్బగాని బిక్షం, కుక్కడపు నరేష్, కనుకు వీరస్వామి, పందుల వెంకన్న, శ్రీనివాస్, సైదులు, కోటేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ బ్లడ్ డోనర్స్ డే

నకిరేకల్, జూన్ 14, ప్రభాతవార్త:



రాజ్‌భవన్ సంస్కృతి హాల్ నందు బుధవారం ఉదయం 10.30 ని.లకు రాష్ట్ర స్థాయి ప్రపంచ డోనర్స్‌డే అవార్డు కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ఉత్తమ బ్లడ్ డోనరుగా రెడ్ క్రాస్ లైఫ్ నెంబర్ యూత్ వాలంటరీ కొప్పుల సుధాకర్‌రెడ్డి 94 సార్లు రక్తదానం చేసినందుకుగాను అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ అమరేందర్‌రెడ్డిని అభినందించారు. అవార్డు వచ్చిన సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేపడుతున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ బ్లడ్ డోనర్ అవార్డు రావడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ప్రజల సహకారంతో రక్తదాతను ప్రోత్సహిస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం జరుగుతుందని ప్రభుత్వ ప్రైవేట్ డాక్టర్లు రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. త్వరలోనే ప్లేటెట్స్ బ్లడ్ జిల్లా ప్రజలకు అందుబాటులో తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలియజేస్తూ సుధాకర్‌రెడ్డిని అభినందించారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ అధికారులు గవర్నర్ సెక్రటరీ సురేంద్రమోహన్ ఐఏఎస్ రాష్ట్ర చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా, జనరల్ సెక్రటరీ కె. మదన్మోహన్, ఏఓ కోటిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల శ్రీలత, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

కేతేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:



కేతేపల్లి మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్ నందు బుధవారం జరిగిన టేకుమట్ల గ్రామానికి చెందిన బొర్రాజు జానయ్య యాదవ్ కుమార్తె వివాహ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు రాజ్యసభ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటి రాష్ట్ర వైస్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మట్టరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధర చెప్పినట్టయితే అట్టి డీలర్ మీద శాఖపరమైన చర్యలు

కేతేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:



రైతులు పత్తి విత్తనాలు కొనే క్రమంలో ఏ డీలర్ షాపు దగ్గరకైనా వెళ్ళినప్పుడు మీకు పత్తి పాకెట్ ధర ఎమ్మార్పి ధర రూ.853 కంటే ఎక్కువ ధర చెప్పినట్టయితే అట్టి డీలర్ మీద శాఖపరమైన చర్యలు తీసుకునబడుతాయి. కాబట్టి రైతులు దయచేసి ఎక్కువ ధర పెట్టి పత్తి ప్యాకెట్లు కొనవద్దన మా యొక్క మనవి. అదేవిధంగా పత్తి విత్తనాలు పొడిదిక్కులో దయచేసి పెట్టవద్దు వర్షపాతం 60 మిల్లీమీటర్లు నమోదు అయిన తరువాత మాత్రమే విత్తనాలు పెట్టుకోవాలని వ్యవసాయ శాఖ ద్వారా తెలియచేస్తున్నాము. కాబట్టి రైతు సోదరులు ఇట్టి సమాచారాన్ని గమనించుకోవాల్సిందిగా మనవి. రైతు సోదరులు అన్ని అప్రూవల్ కంపెనీకి సంబంధించిన బిజి 11 విత్తనాలే డీలర్లు వద్ద అందుబాటులో ఉన్నాయి. కాబట్టి పత్తి విత్తనాలు కొనేటప్పుడు రశీదులు ఖచ్చితంగా తీసుకొని భద్రపరుచుకోవాలని సూచించుచున్నారు.

## ఆశా కార్యకర్తలను నేలపై కూర్చోబెట్టిన అధికారులు

తుంగతుర్తి 14 ప్రభాతవార్త



రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్లో అధికారులు మహిళ ఆశా కార్యకర్తలకు సరైన కూర్చోవడానికి కుర్చీల సదుపాయం సమకూర్చలేదు. దీంతో నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, డాక్టర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అధికారులు మాత్రం కేవలం కొన్ని కుర్చీలు మాత్రమే వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో కుర్చీలో కూర్చోవడానికి సరైన కుర్చీలు లేకపోవడంతో ఆశా కార్యకర్తలు నిలబడ్డారు. దీంతో అధికారులు చాలామంది ఆశా కార్యకర్తలను నేలపై కూర్చుండబెట్టి సమావేశాన్ని జరిపించారు. ఈ మేరకు పలు మండలాల ఆశా కార్యకర్తలు ఆశా వర్కర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. తాము కింద కూర్చోవడానికి చాలా అసౌకర్యంగా ఉందని అన్నారు. కరోనా కష్ట సమయంలో తాము ఎంతో పేద ప్రజలకు సేవ చేస్తే రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో ఆశా కార్యకర్తలను నేలపై బడి పిల్లల వలే కూర్చుండబెట్టడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు.

## కాటమయ్యకు ఉత్తమ సేవా ప్రశంపత్రం అందజేత

ఆలేరు, జూన్ 14, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్థానిక దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో జరిగిన వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి లో జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలందించిన వారికి సేవా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందిస్తున్నందున కలెక్టర్ చేతుల మీదుగా మొగులగాని కాటమయ్యకు ఉత్తమ సేవా ప్రశంసపత్రంని బుధవారం అందజేశారు.

## ఆటో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన బీర్ల ఐలయ్య

ఆలేరు, జూన్ 14, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో ఓం సాయి ఆటో యూనియన్ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య హాజరై ఆటో యూనియన్ కార్యాలయాన్ని బుధవారం రోజున ప్రారంబోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ ఏజాల్ సింగిల్ విండో డైరెక్టర్ కట్టగుమల సాగర్‌రెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రెటరీ మల్లేపు ఉప్పలయ్య యాదగిరిగుట్ట, మండల అద్యక్షులు కానుగు బాలరాజు, ఎన్ఎస్‌వై యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జూన్ 14, ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో గుట్ట మీద నూతనంగా నిర్మించనున్న శ్రీ పచ్చల పార్వతీ సోమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్ళుటకు రూ. 1.50కోట్లతో ఎన్‌హెచ్ 65 జాతీయ రహదారి నుండి గుట్ట మీద వరకు వేయు సిసి రోడ్డు పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. వీరితో పాటు నకిరేకల్ ఎంసి చైర్మన్ కె. ప్రదీప్, ఆలయ కమిటి చైర్మన్ కె. యాదగిరి, సర్పంచ్ జె. వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

పెన్‌పహాడ్, జూన్ 14, (ప్రభాతవార్త):

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో సీఎస్ఆర్ నుండి విడుదలైన నిధులు 10 లక్షల రూపాయలతో వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తరువాతనే గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తున్నమని గత ప్రభుత్వాలు గ్రామాలను పాటించుకోలేదని గ్రామాలే రాష్ట్రనికి, దేశానికి పట్టుకొమ్మలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబానికి ఏదో రకంగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని అందుకే దేశంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రంగా ఏర్పడిందని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను దేశంలో ప్రతి ఒక్కరు కోరుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని



అన్నారు. అనంతరం షేక్ సయ్యద్ కుమారుని వలిమ డిన్నర్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్, అన్నారం బ్రిడ్జి సర్పంచ్ మీసాల రమణ దేవయ్య, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభం

తిరుమలగిరి 14 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలోని పాత బస్టాండ్ నుండి బండకొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పనులకు మట్టిపోసి పనులను బుధవారం ప్రారంభించారు. ఈ పనులకు తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సిడిపి నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ ప్రాంతానికి వెళ్లే 500 ఎకరాల వ్యవసాయ భూమికి రైతులు ఇదే దారి నుండి వెళ్తారు. కొన్ని సంవత్సరాలు నుండి దారి మరమ్మత్తులు లేక రైతులు వ్యవసాయ భూముల వద్దకు వర్షాలం వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. రూ.5 లక్షలు మంజూరు చేసినందుకు గాను ఆ ప్రాంత రైతులు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సోమయ్య, ఎంపిటిసి కొర్ల ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ యూత్ జిల్లా నాయకులు దయా యాదవ్, హైస్కూల్ చైర్మెన్ వంగూరి లింగయ్య, పొట్టి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కాకర్ల రమేష్, కో ఆప్షన్ మెంబర్ కందుకూరి కాంతయ్య, వార్డు మెంబర్స్ కోల మల్లేష్, బాకి స్వామి, నాయిని మహేష్, చెరుకు శ్రీను, కోల యాదగిరి, ఎర్ర అశోక్,



పాక యాకన్న, సోమనర్సయ్య, ఎర్ర సుధాకర్, మదార్, యాకుబ్, ఐల సత్తయ్య, నక్క భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాలిపురంలో సామూహిక అక్షరాభ్యాసం

తిరుమలగిరి 14 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం యుపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మారయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడానికి ఏకైక మార్గం చదువు మాత్రమే అని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను చక్కగా నేర్చుకోని చదువులో రాణించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నూతన మెను కూడా అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందభాస్కర్, చక్రునాయక్, అంజయ్య, అజయ్‌కుమార్, భాస్కరరావు,



చంద్రకళ, పద్మావతి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

శాలిగౌరారం 14 (ప్రభాతవార్త)



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాచర్ల యాదయ్య అన్నారు. మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్‌లు అంబటి రమేష్, నీలం లక్ష్మణరాజు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, సైదులు, రేవని రాజు, సుల్తాన్ శ్రీను, వేణుగోపాల్, వినోద తదితరులు పాల్గొన్నారు.

# మహిళ తొలిప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీట్

ఆలేరు, జూన్ 14, (ప్రభాతవార్త):

తొలిప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీట్ ఆలేరు కి చెందిన మొరిగాడి మహిళ సాధించింది నర్సరీ నుండి ఎస్ఎస్‌సీ వరకు శ్రీ రామకృష్ణ విద్యాలయంలోని విద్యార్తిని బుధవారం నాడు ఆల్ ఇండియా స్థాయిలో విడుదల అయినా నీట్ పరీక్ష ఫలితాలలో 507 మార్కులు సాదించింది. టాప్ మెడికల్ కాలేజీలో ఫ్రీ సీట్‌కు అర్హత పొందింది తమ కూతురు తొలిప్రయత్నంలోనే సీట్ సాధం చడం పట్ల మొరిగాడి మహేష్ శారదా సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొరిగాడి మహిళ మాట్లాడుతూ 507 మార్కులు



సాధించడం అమితా ఆనందం గా ఉందన్నారు. నర్సరీ నుండి 10వ తరగతి వరకు ప్రతి క్లాస్ మొదటి సంస్థానంలో ఉండేందుకు పాఠశాల ప్రధాన ఆచార్యులు బండి రాజుల శంకర్‌సార్ నేర్పిన క్రమశిక్షణ, సమయపాలన నాకు ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఇంటర్‌లో హయత్నగర్‌లోని శ్రీ చైతన్య కాలేజీలో రోజు 10 గంటలు చదివాను అని చెప్పారు. ఇష్టంతో చదివితే ఏదైనా సాధ్యమే అని చెప్పారు. నా విజయానికి సహకరించిన శంకర్‌సార్, అయ్యప్ప సార్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయులకు సన్మానం

పెన్‌పహాడ్, జూన్ 14, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని దోసఫహాడ్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు విద్యను అభ్యసించి నాలుగవ తరగతి నుండి 5వ తరగతి కొరకు ప్రభుత్వ గురుకుల పాఠశాల పరీక్షలకు ఉత్తీర్ణ పొందినందున గ్రామానికి కొండేటి మానస పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ పాల్గొని మాట్లాడారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ పాఠశాల యందు ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత విద్యను అందించడానికి అన్ని సహకారాలు చేస్తున్నారని దానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్ని రకాలుగా వెన్నంటి ఉండి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేయుటలో ముందంజలో ఉండి పనిచేస్తున్నారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించారు. గ్రామ సర్పంచ్ దొంగరి సుధాకర్, ప్రధానోపాధ్యాయులు ఆచార్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, కృష్ణయ్య, గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రషర్ మిల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నాగారం 14 (ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ఆవాసం చెన్నపురం గుట్టకు వివిఎస్ఆర్ స్టోన్ క్రషర్ మిల్లును స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటు వలన స్థానిక ప్రజలకు ఉపాధి లభిస్తుందని అన్నారు. మిల్లు యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ రజాక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, మిల్లు యజమాన్యం వద్దాణపు మనోహర్‌రావు, వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

నాగారం 14 (ప్రభాతవార్త

గత మూడు రోజుల క్రితం అదృశ్యమైన మహిళ అనుమానాస్పద స్థితిలో బావిలో శవమై తేలిన సంఘటన నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగారం బంగ్లాకు చెందిన కన్నెబోయిన



నాగమ్మ(46) గత మూడు రోజుల నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. బుధవారం ఉదయం గ్రామ శివారులో వ్యవసాయ బావిలో శవం ఉందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి వెళ్లి చూసి అది కన్నెబోయిన నాగమ్మ శవంగా గుర్తించినట్లు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త రెండు సంవత్సరాల క్రితం చనిపోగా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మాతా శిశు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం



*హాలియా, ప్రభాతవార్త. జూన్ 14:*
మాతా, శిశు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం కేసీఅర్ ప్రభుత్వమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హాలియాలోని ఎన్అర్ గార్డెన్స్‌లో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లతో పాటు పుట్టిన బిడ్డలకు బాలామృతం లాంటి పౌష్టికాహారాన్ని అందించి అరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన నాయకులు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని హాలియాలోని ప్రాథమిక అరోగ్య కేంద్రాన్ని 50 పడకల అస్పత్రిగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఅర్‌కు నియోజకవర్గ ప్రజలంతా అండగా ఉండాలన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను అందజేసి వైద్య అరోగ్య శాఖలో సేవలందిస్తున్న పలువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్‌లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, పీడీ రాజ్‌కుమార్, బీఅర్ఎస్ సీనియర్ నాయకులు చేకూరి హనుమంతరావు, మాజీ మార్కెట్ చైర్మన్ యడవల్లి మహేందర్‌రెడ్డి, పిడిగం నాగయ్య, తహసీల్దార్ మంగా, చెరుపల్లి ముత్యాలు, ఎంపీటీసీ ఉర్లగొండ వెంకటయ్య, సురభి రాంబాబు, పొదిల శ్రీను, రావుల సైదులు, అన్వరుద్దీన్, దోరేపల్లి వెంకన్న, గడ్డం రమణ, ధనలక్ష్మి, కళావతి, వనజ, ముదిరెడ్డి మాధవి, గార్లపాటి ఎల్లమ్మ, రెడ్డిపల్లి జానకిరాములు, వైద్యాధికారులు, సూపర్‌వైజరుల, ఏఎన్ఎంలు, అశా వర్కర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవ అందిస్తుంది



*నాగార్జునసాగర్, జూన్14, ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. నాగార్జునసాగర్‌లో తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ సందర్భంగా కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే నోముల భగత్ న్యూట్రిషన్ కిట్లు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అభివృద్ధిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు నాగార్జునసాగర్‌లోని నెహ్రూ ఏరియా ఆసుపత్రిని 18.5 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కిడ్నీ రోగులకు మూడు మాత్రమే డయాలసిస్ సెంటర్లు ఉండేవని ప్రస్తుతం వాటి సంఖ్యను 14 సెంటర్లకు పెంచుకొని నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రజలకు డయాలసిస్ ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన సిఎం కేసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గౌరవ సలహాదారుడు కర్ణశరత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొదుకూరి రాంబాబు, మున్సిపల్ కమీషనర్ రవీందర్‌రెడ్డి, సిఎంఓ బానుప్రసాద్ నాయక్, డాక్టర్ చక్రవర్తి, నాయకులు చంద్రయ్య, చంద్రమౌళి, బండి చెన్నకేశవులు, మహేష్, హర్ష, మల్లేష్, నక్క కిషోర్, బాబా, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బేడీలు వేయడం దుర్మార్గం



*కట్టంగూర్, జూన్ 14 ప్రభాతవార్త*
శాంతియుతంగా ధర్నా చేసిన రైతులపై అక్రమ కేసులను బనాయించడం దుర్మార్గమని బిజెపి కిసాన్‌మోర్చ జాతీయ నాయకులు, కేరళ బిజెపి ఇన్‌చార్జి గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఆయన కట్టంగూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కలెక్టరేట్ ఎదుట శాంతియుతంగా ధర్నా చేసి మంత్రికి వినతిపత్రం అందజేస్తే అలాంటి రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు తరలించారని, తిరిగి వారు రైతులు కాదని పేర్కొనడం ఎంతవరకు సబబని గోలి మధుసూదన్‌రెడ్డి ప్రశ్నించారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ భూముల్లో విత్తనాలు వేసుకునేందుకు సిద్ధపడుతుండగా నకిలీ విత్తనాలు విలయ తాండవం చేస్తున్నాయని, వాటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సరిపడా విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని గోలి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులు నూకల సుధాకర్‌రెడ్డి, జిల్లా నాయకులు కోమటి భాస్కర్, పాదూరి వెంకట్‌రెడ్డి, యానాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలపై పోలీసుల లాఠీచార్జ్ అమానుషంః డీవైఎఫ్ఐ



*హాలియా, ప్రభాతవార్త. జూన్ 14:*
మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్న పేదలపై పోలీసులు లాఠీచార్జ్ చేసి, గుడిసెలను కూలగొట్టడం అమానుషమని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ అన్నారు. బుధవారం హాలియాలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత ఐదారు నెలల నుంచి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న పేదలపై పోలీసులు దమనకాండ చేయడం దుర్మార్గమన్నారు. 8 గంటల పాటు బందిపోట్లపై దాడి చేసినట్లు మొత్తం గుడిసెలను చెల్లాచెదురు చేసి మహిళలను చూడకుండా కిరాతకంగా లాఠీచార్జ్ చేశారన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి పేదలపై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు పట్టాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేరో 5 లక్షల రూపాయల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, నాగరాజు, జగదీష్, నరేష్, సాయి, అయ్యప్ప, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో రెండు రోజులు జైలు శిక్ష విధించిన కోర్టు

*నాగార్జునసాగర్, జూన్ 14, ప్రభాతవార్త:*
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో విజయపురి టౌన్ పలీస్ పరిధిలో పట్టుబడ్డ వారికి నిడమనూర్ కోర్టు మంగళవారం రెండు రోజుల జైలు శిక్ష వధించినట్లు విజయపురి టౌన్ ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనాలు నడపొద్దని ఆయన హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో మద్యం తాగి వాహనాలు నడపడం వల్లన ఇద్దరు యువకులు మృతి చెందడం జరిగిందన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన శిక్షలు పడతాయని ఆయన హెచ్చరించారు.

# ఎమ్మెల్యే భగత్ ప్రత్యేక పూజలు

*త్రిపురారం,14జూన్,ప్రభాతవార్త:*



మండలంలోని కాపువారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన మారేపల్లి బ్యాటో బాపు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. గ్రామస్తులు ,పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు వెంట రాగా, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదపండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష కార్యదర్శులు బి.నరేందర్, పామోజు వెంకటాచారి, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రయ్య, సర్పంచులు హంజీ మంగ్లానాయక్, మంగ్త్యా నాయక్, ఫాక్స్ డైరెక్టర్ పానుగోతు వస్రామ్, ఉప సర్పంచ్ చేపూరి మట్టయ్య, లక్పతి, రాజు, గణేష్ నాగ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చైతన్యయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

*త్రిపురారం,14జూన్,ప్రభాతవార్త:*



రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 14నుండి నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి గిరిజన చైతన్యయాత్రకు బుధవారం మండలంలోని కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. అంతకుముందు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పెద్దవూర మండలంలో జరిగే గిరిజన చైతన్య యాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనే ర్యాలీని ఎంపిపి అనుముల పాండమ్మ, మండల పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు కాంగ్రెస్ హయాంలోనే గిరిజనుల, తండాల అభివృద్ధి జరిగిందని రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండేందుకు, వారిని చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న గిరిజన చైతన్యయాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి , వెంకట్రామ్ నాయక్, ఉషా నాయక్, సైదులు, కృష్ణ, రాజారాంసింగ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్య సిబ్బందికి, ఆశాకార్యకర్తలకు ప్రశంసపత్రాలు అందజేత

*మిర్యాలగూడ క్రైం, జూన్ 14 (ప్రభాతవార్త)*

సిఎం కెసిఆర్ నాయకత్వంలో పేదల ముంగిట వైద్యం అందిస్తూ ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని షాబునగర్ ఎఆర్సీ గార్డెన్స్‌లో మిర్యాలగూడ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కేసా రవి అధ్యక్షత నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో వైద్యశాఖలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 28 పల్లె దవాఖాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. కంటి వెలుగు కింద 35000మందికి కళ్లద్దాలు అందించామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారన్నారు. మృతదేహాలు భద్రపర్చేందుకు 6 డిఫ్రీజర్లు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే ఉత్తమ వైద్య సిబ్బందికి ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలను అందజేసి అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 45మందికి మంజూరైన 28లక్షల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు ఎమ్మెల్యే భాస్కర్‌రావు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభించి గర్భిణీస్త్రీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ జిల్లా



వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఆర్డీఓ చెన్నయ్య, జడ్‌పిటిసి మంగమ్మ, వైద్య అధికారులు మొయిద్, డాక్టర్ సుచరిత, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మి, జితేందర్‌రెడ్డి, షరీఫ్, పిఏసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు నూకల హన్మంతరెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, మహిళా ప్రజాప్రతినిధులు, మున్సిపల్‌శాఖ అధికారులు, మండల రైతుబంధు అధ్యక్షులు ఏడుకొండల్, వైస్‌ఎంపిపిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని జ్యోతిహాస్పిటల్‌లో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న ఎస్‌కె బషీరుద్దీన్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందుకున్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

*త్రిపురారం,14జూన్,(ప్రభాతవార్త):*



మండలంలోని మర్రిగూడెం గ్రామానికి చెందిన మంద సైదయ్యకు రూ.17వేల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును సర్పంచ్ బాల్తిని పద్మశ్రీనివాస్ బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అరుణ, బిఆర్ఎస్ మండల నాయకులు బాల్తి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గుర్రం రవీందర్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి తదితరులు ఉన్నారు.

# అందరూ ఉన్న.. అనాధ శవంగా.. చివరి చూపుచూడని భర్త, పిల్లలు

### వ్యాపార సముదాయం ముందు మృతదేహంతో నిరసన

*మిర్యాలగూడ క్రైం, జూన్ 14 (ప్రభాతవార్త)*

మూడుముళ్లబంధంలో జీవితాంతం తోడుంటానని నాతిచరామి అంటూ పెళ్లి నాటి ప్రమాణాలు చేసిన ఓ భర్త కాలక్రమంలో విభేదాలు పొడచూపాయంటూ పదేళ్లుగా భార్యను దూరంగా ఉంచడమే కాక అనారోగ్యంతో క్షీణించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన భార్య శవాన్ని తీసుక వెళ్లేందుకు తమ పిల్లలను దరిచేరనీయకపోవడంతో భర్త పిల్లలు లేని అనాధ శవంగా విడిచిపెట్టిన హృదయ విదారక ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ వ్యాపార సముదాయ యాజమాని అయిన పైళ్ల గోపాల్‌రెడ్డి భార్య శ్రీలత మంగళవారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. ఈ సమాచారాన్ని శ్రీలత తల్లి, బంధువులు భర్త అయిన గోపాల్‌రెడ్డికి సమాచారం ఇచ్చినప్పటికీ ఏ మాత్రం స్పందించకపోగా తన ఇరువురు కుమారులను తీసుకొని రహస్య ప్రాంతానికి వెళ్లిపోయాడు. దీంతో ఆగ్రహించిన బంధువులు, ప్రజా సంఘాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బంధువుల కథనం మేరకు వెల్డర్‌గా జీవితం సాగించే గోపాల్‌రెడ్డి అభివృద్ధి చెందేందుకు భార్య అయిన శ్రీలత తన ఐదెకరాల భూమిని అమ్మి వ్యాపారం



చేసేందుకు భర్తకు నగదు అందించిందని, ఆ డబ్బు తోటి వ్యాపారంలో పురోగతిసాధించి అత్యంత విలువైన ఓ వాణిజ్య సముదాయాన్ని నిర్మించాడని తెలిపారు. అనంతర కాలంలో మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను చిత్రహింసలకు గురి చేయడంతో పాటు ఇంటి నుండి గెంటే చేశాడనీ దీనితో మానసికంగా కంగిపోయిన శ్రీలత ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలైందని, భర్త గోపాల్‌రెడ్డి మాత్రం తన అక్రమ సంబంధాన్ని కలిగిన మహిళతోనే సహజీవనం చేస్తున్నాడని తన కన్న బిడ్డలను కూడా తల్లిని కలవనీయకుండా దూరం చేశాడని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కన్నతల్లి చనిపోతే బాధ్యతగా ఆమె పార్థివదేహాన్ని చూసేందుకు కూడా పిల్లలు సైతం ముందుకు రాకపోవడం శోచనీయం.

# కనీస మౌళిక సదుయాలు కల్పించాలి: ఎస్ఎఫ్ఐ

*మిర్యాలగూడ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త)*




మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా గాంధీపార్క్ స్కూల్‌లో నూతన భవనాన్ని ఒక కోటి88లక్షల 30వేల వ్యయంతో పనులు ప్రారంభించి ఇప్పటి వరకు పూర్తి కాలేదని మిర్యాలగూడ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్ ఆరోపించారు. బుధవారం గాంధీపార్క్‌లో నిర్మిస్తున్న భవనాన్ని ఎస్ఎఫ్ఐ విద్యార్థులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం విద్యార్థులకు సమస్యలతో పాఠశాల స్వాగతం పలికే పరిస్థితి నెలకొందన్నారు. కనీస మౌళిక సదుపాయాలు లేకుండా పాఠశాలను ప్రారంభిస్తున్నారన్నారు. పేద విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించి సకాలంలో పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేయాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, వదూద్, రేహన్, బిందు, జువేద్, సాయిరాం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కులవృత్తుల సాయం గడువు పెంచాలి

*చింతపల్లి,14జూన్,(ప్రభాతవార్త):*

బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల వృత్తులకు లక్ష రూపాయల సాయం కింద ధరఖాస్తు చేసుకోవడానికి జూన్ 6నుండి 20వరకు అవకాశం కల్పించగా, గత 2 రోజులుగా తహసీల్దార్ కార్యాలయంలో అప్లికేషన్ సర్వర్‌డౌన్ కావడం, ఇచ్చిన రెండు వారాల గడువులో రెండురోజులు వృధా కావడంతోపాటు, శని, ఆదివారాలు సెలవుదినాలు కావడం, సైట్ ఓపెన్ కాకపోవడం తదితర కారణాలతో ధరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన గడువు పెంచాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోన్ గడువు ఈ నెల 31 వరకు పెంచాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు చేయాలని అన్నారు. మెమోలు 14కులాలను చేర్చి ఎంబిసిని మాత్రమే మెన్షన్ చేసి మిగతా కులాలకు అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలి, గౌడ, ముదిరాజ్, గొల్ల, కురుమ, మున్నూరుకాపు తదితర కులాలను చేర్చి వారికి లక్ష రూపాయలరుణ సదుపాయం కల్పించాలని కోరారు.



# 500పైగా మార్కులతో సత్తాచాటిన విద్యార్థినీలు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 14 (ప్రభాతవార్త)*

నీట్ 2023 ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులు డైరెక్ట్ ఇంటర్ నుండే 2వేల లోపు ఆలిండియా ర్యాంకులతో పాటు 500పైగా మార్కులు సాధించి నల్లగొండ జిల్లాలోనే మిర్యాలగూడ పట్టణంలోని కెవిఎన్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు సత్తా చాటారు. నీట్ ఫలితాలలో కెవిఎన్ కళాశాల మరోసారి నల్లగొండ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందని కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పిఎల్ఎన్‌రెడ్డి, హన్మంతరెడ్డిలు తెలిపారు. కళాశాలకు చెందిన ఎం.ఐశ్వర్య 1567 ర్యాంక్, వి.పూజశ్రీ 16040 ర్యాంక్, ఆర్.మేఘన 22108 ర్యాంక్, ఆర్.అక్షయ 44808 ర్యాంక్‌లు సాధించి ఆలిండియా ఎంబిబిఎస్ సీట్లు సాధించినట్లు తెలిపారు. వివిధ కేటగిరిలలో రాష్ట్రంలో ఎంబిబిఎస్ సీట్లును సాధించారని, 15మంది ఒకే క్యాంపస్ నుండి సాధారణ విద్యార్థులతో ఇలాంటి అద్భుత ఫలితాలు రావడం అధ్యాపకుల బోధన ఎంతో మెరుగుగా ఉందన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను కళాశాల యాజమాన్యం అభినందించారు.



# బాధితుడికి ఆర్థిక సాయం

*త్రిపురారం,14జూన్,(ప్రభాతవార్త):*

మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన పోలగాని వెంకటనర్సు ఇటీవల తాడిచెట్టుపైనుండి పడి తీవ్ర గాయాలపాలు కావడంతో బాధితుడిని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో కలిసి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడికి తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం కార్పోరేషన్‌నుండి 15వేల రూపాయలను అందజేశారు. బాధితుడికి మెరుగైన వైద్యసహాయం అందించాలని వైద్యులను కోరారు. వారి వెంట కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు ఎంవి.రమణ, తదితరులు ఉన్నారు.



# ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చేతులు తడిపితేనే పని

*చండూరు,14జూన్,(ప్రభాతవార్త):*

చండూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర విద్యార్థు క్యాస్ట్, ఇన్‌కం ధృవపత్రాలు ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అక్కడ ఎమ్మార్వో ఆఫీస్‌లోని అధికారులు మాత్రం చేతులు తడిపితేనే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఇచ్చేపనిలో నిమగ్నమయ్యారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఇతర అర్జీదారులు అటు డబ్బులు చెల్లించలేక, ధృవపత్రాలు పొందలేక ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకుని సమస్యను పరిష్కరించాలని, ధృవపత్రాలు త్వరగా అందించాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు గురుపాటి గణేష్ డిమాండ్ చేశారు. లేనిఎడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు, పార్టీ సీనియర్ నాయకులు ఎలవర్తి శ్రీరాములు, ఎన్ఎస్‌యుఐ మండల నాయకులు కురుపాటి శివకుమార్, శివ, పాల్గొన్నారు.



# ప్రజారోగ్యంలో విప్లవాత్మక మార్పులు

## మెడికల్ కళాశాలల ఏర్పాటు సంచలనాత్మకం

## వైద్య ఆరోగ్య దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి




**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రజారోగ్యంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, యూరప్, అమెరికా అగ్రరాజ్యాలను మరిపించే స్థాయికి తెలంగాణ వైద్య రంగం చేరుకుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అనా న్నరు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరిగిన వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమన్నారు. జిల్లాల పునరి ్వభజనతో ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రజల వద్దకు కార్పోరేట్ వైద్యం వచ్చిందన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు వైద్య రంగంలో సంచలనం సృష్టించాయన్నారు. ఒక్క సూర్యాపేటలోనే 2014కు ముందు 100 పడకలు ఉండగా ప్రస్తుతం 450కు పెరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 95 జనరల్ బెడ్స్ ఉండగా ప్రస్తుతం 350కు చేరడం వైద్య రంగంలో మార్పుకు నిదర్శనమన్నారు. అవుట్ పేషెంట్లు, ఆపరేషన్ల సంఖ్య పెరిగిందన్నారు. గరి ్భణీలు ప్రభుత్వ ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారన్నారు. తొమ్మిదేళ్లలో వైద ్యరంగం కొత్త పుంతలు తొక్కిందన్నారు. కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ తదితర కార్యక్రమాలు మంచి ఫలితాలిచ్చాయన్నారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌ను సూర్యాపేటలో ప్రారంభించుకోవడం సంతోషదాయకమన్నారు. తొమ్మిదేళ్లలో 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. బస్తీ నుండి పట్టణం దాకా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు, మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కోవిడ్ సమయంలో వైద్య రంగం అందించిన సేవలు ఎనలేనివన్నారు. డిఎంహెచ్‌వో కోట చలం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, జడ్పీ వైస్ చైర ్మన్ వెంకటనారాయణగౌడ్, కలెక్టర్ వెంకట్రావ్, డిప్యూటీ డిఎంహెచ్‌వో హర్షవర్ధన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి, జడ్పీటీసిలు భిక్షం, అనత, ఎంపిపి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పేరుతో పేదల భూములు గుంజుకుంటున్నారు



## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మనకు భవిష్యత్ లేకుండా పోయింది

## సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త, నల్లగొండ :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మనకు భవిష్యత్ లేకుండా పోయిందని సీఎల్పీ నేత మల్లు భటి ్టవిక్రమార్క అన్నారు. బుధవారం కనగల్ క్రాస్ రోడ్డులో జరిగిన పీపుల్ ్స మార్చ్ పాదయాత్రలో భాగంగా ప్రజా సమస్యలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ధరణి పేరుతో పేద ప్రజల భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. ఇంత ఎండలో గుండెల నిండా ప్రేమతో స్వాగతం పలికిన మీకందరికి ధన్యవాదాలని తెలిపారు. నేను రాజకీయ ఉపన్యాసం చెప్పడం లేదని, మీతో మాట్లాడాలని చెబుతున్నానన్నారు. ఆదిలాబాద్ నుండి వెయ్యి కిలోమీటర్లు పాదయాత్ర చేసుకుంటూ వచ్చాను. మీలాగా అనేక మంది రైతులను, విద్యార్థులతో ఆడబిడ ్డలోనూ, అడవిలోని ఆదివాసీలతో, గిరిజనులతో, మైనార్టీలతో మాట్లాడానన్నారు. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని, వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో మాకు భవిష్యత్తే లేకుండా పోయిందన్నారు. మాట్లాడాలంటే, అడగాలంటే భయం. ధరణి పేరు మీద భూమి గుంజుకుంటున్నారని విమర్శించారు. పోడు భూమి చేసుకుంటున్న గిరిజన భూమిని లాక్కుంటున్నారని గిరిజనులు పాదయాత్రలో చెపుకుంటున్నారని స్పష్టం చేశారు. ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తుంటే ఉద్యోగాలు రావడం లేదని, ఎక్కడా ఇల్లు లేదు, వాకిలి లేదు, ఉపాధి పనులు చేసుకునే వారికి కూలీ డబ్బులు కూడా ఇవ ్వడం లేదని విమర్శించారు. వీటి గురించి ఎవరినైనా అడగాలంటే భయం, కేసులు పెట్టి ఎక్కడ జైల్లో వేస్తారని భయపడే రోజులు తెచ్చారన్నారు. రాష్ట్రంలో నేడు భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో మా బతుకులు బాగు చేసేందుఎకు తెలంగాణ ఇచ్చిన మీరే ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారన్నారు. అప్పుడే పేదలకు, రైతులకు విద్యార్థులకు మహిళలకు అందరికీ న్యాయం జరుగుతుందని చెబుతున్నారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో ఉన్నత విద్యనభ్యసించిన ఇద్దరు విద్యార్థులు ఇస్త్రీ పెట్టె పెట్టుకుని జీవితం సాగిస్తున్నారన్నారు. వారిలో ఒకరు ఓయులో ఎమె ్మస్సీ ఫిజిక్స్ చదవగా మరొకరు బీసీ, బీఈడీ, ఎల్‌ఎల్‌బి చదువుకుని బట్టలు ఉతికి ఇస్త్రీ చేసుకుంటూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నల్లగొండ జిల్లాలోని దాదాపు మూడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చేందుకు ఎస్‌ఎల్‌బిసి టన్నెల్ పనులు ప్రారంభించారని, సొరంగం తవ్వేందుకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకువచ్చామన్నారు. టన్నెల్‌కు సంబంధించి దాదాపు 32 కిలోమీటర్ల పనులను అప్పటికే పూర్తి చేశామన్నారు. రాష్ట్రం వచ్చి పదేళ్లవుతున్నా ఇన్నేళ్లలో పట్టుమని రెండు, మూడు కిలోమీటర్లు కూడా తవ్వలేని దౌర్భాగ్య ప్రభుత్వం ఇదేనని ఎద్దేవా చేశారు. ఎస్‌ఎల్‌బిసి గురించి మాట్లాడమంటే తన వస్త్రధారణ పంచ, గోచి గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతున్నాడని, దాని గురించి తరువాత మాట్లాడుకుందామని ఎస్‌ఎల్‌బిసి గురించి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలు సమాధానమివ్వాలన్నారు. తెలంగాణ ప్రజలను అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కెసిఆర్ కుటుంబం, ఇక్కడున్న జగదీష్‌రెడ్డి కుటుంబం, గుత్తా సుఖేందర్‌రెడ్డి కుటుంబ ఆస్తులు మాత్రం వేల కోట్లు పెరిగాయన్నారు. వారందరి జీవితాల్లో మాత్రం అద్భుతమైన మార్పు వచ్చిందన్నారు. తెలంగాణ సాధించుకున్నది ప్రజల జీవితాల్లో మార్పు కోసమే కానీ మీ జీవితాల్లో మార్పు కోసం కాదన్నారు. రావి నారాయణరెడ్డి, చకిలం శ్రీనివాసరావు, ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, మల్లు స్వరాజ్యం, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ధర్మభిక్షం వంటి ఎందరో ప్రాతినిధ్యం వహించారు కానీ వీళ్లందరి జీవితాలు ఒక్కసారి చూడాలని, వీరంతా నల్లగొండ జిల్లా ప్రజల బాగోగులో గురించి ఆలోచించారని తెలియజేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన భాధ్యత మంత్రి జగదీష్‌రెడ్డి, గుత్తా సుఖేందర్‌రెడ్డిలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





# ఎన్నికల సిబ్బందికి దశల వారీగా శిక్షణ ఇవ్వాలి

## ఈ నెల 23లోపు ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ఎన్నికల అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలని, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై దృష్టిని కేంద్రీకరించాలని ఎన్నికల సిబ్బందికి దశల వారీగా శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్ష చేశారు. ఓటర్ జాబితాలో పేరును తొలగించారంటూ అర్హులైన ఓటర్ల నుండి ఫిర్యాధులు రాకుండా జాబితాలు పకడ్బందీగా పారదర్శకంగా ఉండేలా పరిశీలన చేయాలని వికాస్‌రాజ్ సూచించారు. లోపాలను సవరించుకోవాలన్నారు. 2018-19 ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాతో పోల్చితే ఎక్కడైనా ఓటర్ల సంఖ్య తగ్గితే కారణాలను పరిశీలించి క్షేత్ర స్థాయిలో సిబ్బంది ఇంటింటికి తిరిగి పరిశీలన జరపాలన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ నెల 23 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డు అందించే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే నాటికి నిర్వహణకు సంబంధించి ప్రక్రియలు పూర్తి చేయాలన్నారు. ఈవిఎంల ప్రాధమిక పరిశీలన జిల్లాల్లో ప్రారంభమైందని గుర్తు చేశారు. జూలై 1 నాటికి పరిశీలన పూర్తిగావించాలన్నారు. పోలింగ్ స్టేషన్లు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవగాహన కల్పించేందుకు గాను దశల వారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలింగ్ శాతం పెరిగేలా చొరవ చూపాలన్నారు. గత ఎన్నికల్లో రాష్ట్ర సగటు కంటే తక్కువ పోలింగ్ నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సామాజిక మాధ్యమాలపై నిఘా ఉంచాలని, తప్పుడు వదంతులు ప్రచారం చేసే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు. భద్రతా పరమైన ఏర్పాట్లపై దృష్టిని కేంద్రీకరించాలని డిజిపి అంజన్‌కమార్ యాదవ్, పోలీస్ కమీషనర్లు, ఎస్పీలకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అడిషనల్ కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, ఆర్డీవో కిషోర్‌కుమార్, రాజేంద్రకుమార్, డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పద్మారావు, తహసీల్దార్లు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలి

## కలెక్టర్ వెంకట్రావ్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవ చేస్తున్నందున వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో బుధవారం ఆయన రోగులకు పండ్లు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు తయారయ్యాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు అధిక సంఖ్యలో వస్తున్న రోగులకు అందిస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శారద, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య రంగానికి ప్రభుత్వ పెద్ద పీట

*దేవరకొండ,14జూన్ ,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పెద్ద పీట వేసిందని .శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో వైద్యఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగం అధ్వాన్నస్థితిలో ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రస్తుతం అత్యాధునిక హంగులతో ,కార్పోరేట్ స్థాయికి మించి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. తెలంగాణలో వైద్య విప్లవానికి ముఖ్య మంత్రి కర్త,కర్మ, క్రియ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరామ్ ,మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ,ఎంపిపి జానుయాదవ్, జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్,గౌడ్, డిప్యూటి డిఎంహెచ్‌వో కృష్ణకుమారి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి అవార్డు

*కొండమల్లేపల్లి, జూన్ 14 ప్రభాతవార్త*



జాతీయ నాణ్యత ప్రమాణాల సంస్థ వారు సందర్శించి వైద్యశాలలో రికార్డులు, ల్యాబ్ రూం, ఫార్మసీ గది, డెలివరీ గది, జనరల్ వార్డు తనిఖీలు నిర్వహించి, ఆసుపత్రికి వచ్చే ప్రజలను వివరాలు అడిగి తెలుసుకుని కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నాణ్యత సేవలు అందిస్తున్నందున కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి జాతీయ అవార్డు ప్రకటించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం దేవరకొండ పట్టణంలో జరిగిన తెలంగాణ వైద్య ఆరోగ్య ఉత్సవాల్లో కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ ఉత్తమ అవార్డు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేంధర్ రెడ్డి, ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్ చేతుల మీదుగా ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి, మండల వైద్యాధికారులు ఉషారాణిలకు అందజేశారు. ఈసందర్భంగా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కొండమల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉత్తమ జాతీయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఆస్పత్రుల్లో కారో ్పరేట్ వైద్యం అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అవార్డు అందుకున్న వారిలో సూపర్‌వైజర్ రాణి, లక్ష్మన్, పిహెచ్‌సి సిబ్బంది తదితరులున్నారు.

## ప్రారంభమైన పోలీస్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన

*సూర్యాపేట టౌన్, జూన్ 14 ప్రభాతవార్త*

ఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబధించిన దృవపత్రాల పరిశీలన బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించారు. నేటి నుండి ఈ నెల 26 వరకు జిల్లాకు చెందిన అభ్యర్థుల దృవపత్రాల పరిశీలించబడతాయి. అభ్యర్థులకు కేటాయించిన తేదీలలో అభ్యర్థులు అడ్మిట్ కార్డు నందు సూచించిన ఒరిజినల్ దృవపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందన్నారు. జిల్లా పరిధిలో మొత్తం 5968 మంది అభ్యర్థుల దృవపత్రాలను పరిశీలించబడతాయి. ఇందు కోసం మొత్తం 8 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, నేటి దృవపత్రాల పరిశీలనకు 600 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 507 మంది హాజరయ్యారు. వారిలో 133 మంది మహిళలు, 374 మంది పురుషులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ అభ్యర్థుల దృవపత్రాల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురి కాకుండా అలాగే దృవపత్రాల పరిశీలన ప్రక్రియ వేగంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థులు సూచనలు పాటిస్తూ సమయానికి చేరుకోవాలన్నారు. ప్రలోభాలకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్‌బాబు, డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ నర్సింహ, ఆర్‌ఐలు శ్రీనివాసరావు, గోవిందరావు, శ్రీనివాస్, నర్సింహరావు, సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, రాజ్‌కుమార్, డీపీవో సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దోపిడి దొంగల హల్చల్

**..ఒకరోజు 5 ఇండ్లలో చోరీకి యత్నం**

**...భయాందోళనలో ప్రజలు**

*దేవరకొండ,14జూన్,ప్రభాతవార్త:*

దోపిడి దొంగలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. రాత్రి అయ్యిందంటేనే ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని బంబ లెత్తుతున్నారు. ఊర్లకు వెళ్లాలన్నా, ఇంటిపైన, ఆరుబయట పడుకోవాలన్నా ప్రజలు జంకు తున్నారు. ఊళ్లల్లో తాళం వేసిన ఇండ్లకే కాకుండా, ఆరుబయట,డాబాపై పడుకున్నా అర్ధరాత్రి దోపిడి దొంగలు చోరబడి వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న తీరుతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

దేవరకొండ పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి ఒకే రోజు 5 ఇండ్లలో దొంగలు చోరబడి,ఇండ్లలో బయట పడుకున్న వారిపై దాడి చేసి చోరికి ప్రయత్నించడంగా,వారు మేల్కొని గట్టిగా అరవడంతో అక్కడినుండి దొంగలు పారిపోతూ బెదిరింపులకు ురిచేస్తున్నారు. ఈ ఘటన దేవరకొండ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో మంగళవారం అర్ధరాత్రి కలకలం రేపింది. అక్కసారిగా భయాందోళనకు గురైన ప్రజలు రాత్రుళ్లు నిద్రించకుండా మేల్కొనే దుస్థితి నెలకొంది. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి దోపిడీ దొంగలనుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



### దొంగల భయం ఎక్కువైయ్యింది( ఎండి.ఇలియాస్ బాబా)



నేను కుటుంబ సభ్యులతో ఇంటిబయట నిద్రిస్తుండగా మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని మహిళా దొంగ ఇంటి గేటు దూకి ఇంట్లోకి చోరబడి నిద్రిస్తున్న మా పాప కాలు పట్టీ కట్ చేస్తుండగా నిద్రలో ఉన్న ఒక్కసారిగా లేచి గట్టిగా అరవడంతో మేము లేచి చూడగా మహిళాదొంగ గోడదూకి పారిపోయింది. దీంతో ఆరుబయట పడుకోవాలంటే భయంగా ఉంది. పోలీసులు తగిన నిఘా పెట్టి దొంగల బెడద నుండి కాపాడాలి.

### దొంగలనుండి కాపాడాలి (కపిలవాయి బ్రహ్మాచారి)



వేసవికాలం కావడంతో ఇండ్లో పడుకుంటే ఉక్కపోతతతో ఇబ్బందిగా ఉందని మాఇంటిపై భార్యా, పిల్లలతో పడుకున్నాం. మంగళవారం అర్ధరాత్రి దొంగలు ఇంటిపైకి వచ్చి నిద్రిస్తున్న నా భార్య మెడలో పుస్తెలతాడు దొంగిలించడానికి ప్రయత్నించారు. అంతలోనే నా భార్య మేల్కొని గట్టి అరిచి నన్ను మేల్కొల్పడంతో అక్కడినుండి దొంగలు పరుగులుతీస్తూ బెదిరించి వెళ్లారు. దీంతో రాత్రంతా నిద్రించకుండా మేల్కునే ఉన్నాం. దొంగలు భయభ్రాంతులకు గురిచేయడంతో రాత్రి వేళ్లలో భయంగా ఉంటోంది. దొంగలు చేసిన హల్చల్‌కి ఒక్కసారిగా కాలనీలో ఉన్న ప్రజలు భయంతో హడలిపోతున్నారు. పోలీసులు పెట్రో లింగ్ నిర్వహించి దొంగల బెడదనుండి కాపాడాలి.

# గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలు

*చిట్యాల రూరల్, జూన్ 14 ప్రభాతవార్త*

గ్రంధాలయాలు విజ్ఞాన కేంద్రాలు... పుస్తకాలు చదివితే విజ్ఞానం పెరుగుతుంది అని జిల్లా గ్రంధాలయ సంస్థ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గత 18 ఏళ్లుగా యువకులు స్వచ్ఛంధంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రామంలో గత 18 ఏళ్లుగా యువకులు స్వచ్ఛంధంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంధాలయం సమాచార కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. భవన నిర్మాణాన్ని, పుస్తకాలను దిన, వార, మాస పత్రికలు, హాజరు రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రంధాలయాన్ని నిర్వహిస్తున్న తీరును సంస్థ అధ్యక్షులు అనుముల శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రంధాలయాన్ని స్వచ్ఛంధంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అనంతరం మొదటిసారిగా గ్రంధాలయానికి వచ్చిన రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డిని శాలువాతో సత్కరించి, గ్రామ చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. గ్రంధాలయంలోని పుస్తకాలు పలు సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తుందని, గ్రంధాలయంలోని తెలంగాణ చరిత్ర పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విజ్ఞానం పొందాలంటే ఇలాంటి గ్రంధాలయం తోనే సాధ్యమన్నారు. పాఠకులు, నిరుద్యోగులు గ్రంధాలయాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. జీవితంలో లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి, పట్టుదలతో శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధ్యక్షుడు వెల్లంకి లక్ష్మణాచారి, భీమిడి చిన్న వెంకటరెడ్డి, వార్డు సభ్యుడు బొడిగె బాలరాజు, ఎస్ఎంసి చైర్మన్ బత్తుల నర్సింహగౌడ్, గ్రంధాలయ సిబ్బంది గోపగోని శ్రీనివాస్, బొడిగె ప్రభాకర్, కూరెళ్ల నరసింహచారి, నడిగోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామదేవతల ఆలయాలకు శంకుస్థాపన చేసిన పూలపల్లి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలంలోని గోపాలపురం గ్రామంలో నాలుగు గ్రామ దేవత ఆలయాలకు శంకుస్థాపన చేసిన మండల బిఆర్ఎస్ నాయకులు పూలపల్లి వెంకటేష్ యాదవ్. తాతల, తండ్రుల నాటి నుండి నిర్మాణం కానీ పోచమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, ఎస్సీ వాడాలో పోచమ్మ ఆలయాలకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సొంత నిధులతో నాలుగు ఆలయాలు నిర్మాణం చేస్తున్నట్లు పూలపల్లి వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిక్కుల ఆంజనేయులు, నారం పెద్దలు, పూలపల్లి రాధాకృష్ణ, శ్రావణ్‌కుమార్, రొయ్యల రమేష్, పూజారి వెంకటయ్య, మల్లమైన సత్తయ్య, ఓజాలు, శివసత్తులు, గ్రామప్రజలు పద్దె ఎత్తున పాల్గొన్నారు.

## రోగులకు పండ్లను పంపిణీ చేసిన ఎంపీపీ

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య శాఖ ఉత్సవాల సందర్భంగా రోగులకు ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ ఆధ్వర్యంలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సుధీర్‌రెడ్డి, సిహెచ్ఓ రాజయ్య, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

